


# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శనివారం 23-08-2025 పేజీలు : 16


హనుమకొండ, ఆగస్టు 22: రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా జిల్లాకు ఒకటి చొప్పున రైతు విజ్ఞాన కేంద్రాలను (ఆర్వీకే) ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆచార్య జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం విజ్ఞాన కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దీనితో హనుమకొండ, జనగామ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో కొత్తగా రైతు విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. వరంగల్ జిల్లాకు సంబంధించి ములుగు రోడ్డులో వ్యవసాయ పరిశోధనా కేంద్రం, మహబూబాబాద్ జిల్లాలోని మల్యాలలో మరో వ్యవసాయ పరిశోధన కేంద్రం ఉన్నందువల్ల ఇక్కడ రైతు విజ్ఞాన కేంద్రాలను ఏర్పాటు చేయరు. ఒక్కో ఆర్కేవీని సుమారు 30 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తారు. ఈ మేరకు ఈ నాలుగు జిల్లాల వ్యవసాయశాఖ అధికారులు స్థలాలను సేకరించే పనిలో ఉన్నారు. హనుమకొండ జిల్లాకు సంబంధించి రైతు విజ్ఞాన కేంద్రం భీమదేవరపల్లి మండలంలో ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఈ మండలంలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నందువల్ల ఇక్కడ స్థల సేకరణకు కసరత్తు జరుగుతోంది. జనగామ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో రైతు విజ్ఞాన కేంద్రాల ఏర్పాటుకు అనువైన స్థలాల కోసం అన్వేషణ సాగుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో దేవాదుల, ఎస్ఆర్ఎస్పీ కాకతీయ కాలువ ద్వారా అందే సాగునీటితో పాటు చెరువులు, కుంటలపైనే ఆధారపడి రైతులు వ్యవసాయం చేస్తున్నారు. అన్నదాతలకు వాతావరణ మార్పులపై అవగాహన, పంటల మార్పిడి పద్ధతి, నేరుగా వరి విత్తడం, పత్తిలో కలుపు మొక్కల నివారణ వంటి వాటిని ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోంది.




- రైతు విజ్ఞాన కేంద్రాల ఏర్పాటుకు సన్నాహాలు - ఆధునిక వ్యవసాయ పద్ధతులతో పాటు సాంకేతిక పరిజ్ఞానం అందించమే లక్ష్యం
- స్థల సేకరణకు అధికారుల కసరత్తు - నాలుగు జిల్లాల రైతులకు మరింత మేలు - ఆర్వీకేలుగా మారనున్న ఏరువాక కేంద్రాలు



## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

బిఆర్ఎస్ పార్టీతోనే నియోజకవర్గం అభివృద్ధి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలవాలి

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

మిగతా 9లో...

పరకాల, ఆగస్టు 22, (ప్రజా జ్యోతి): గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం పనుల జాతర - 2025 (పనుల ప్రారంభోత్సవం %డ% కొత్తగా ప్రారంభించే పనులకు భూమిపూజ కార్యక్రమం) లో బాగంగా నడికూడ మండలం కంటాత్మకూర్ గ్రామంలో అంగన్ వాడి భవనమునకు శంకుస్థాపన, పిఎచ్ సి భవనము ప్రారంభోత్సవం ,జడ్పీహెచ్ఎస్ పాఠశాల యందు సైన్స్ ల్యాబ్ కు భూమి పూజ కార్యక్రమం, క్యాటిల్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన, అలాగే రాయపర్తి గ్రామంలో అంగన్వాడి భవనం ప్రారంభోత్సవంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.

మిగతా 6లో...



## గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం...

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

# రైతులు ఆందోళన చెందొద్దు

**- వ్యవసాయ అధికారి వీరా సింగ్**



**మరిపెడ,ఆగస్టు22(ప్రజా జ్యోతి):**రైతులు కంగారు పడాల్సిన అవసరం లేదని,రైతులకు సమయానికి యూరియా అందిస్తున్నామని మరిపెడ వ్యవసాయ అధికారి వీరా సింగ్ అన్నారు.శుక్రవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలో పలు షాపులు పరిశీలించి మాట్లాడారు.ప్రతి ఏడాది మాదిరిగానే రైతులకు సమయానికి యూరియా అందిస్తున్నామని, ఇప్పటివరకు మండల రైతాంగానికి 1170 మెట్రిక్ టన్నుల యూరియా అందించడం జరిగిందన్నారు.నేడు మరో 300 బస్తాలు,రేపు 500 బస్తాలు యూరియా అందుబాటులోకి వస్తుందని అన్నారు.మండలానికి మొత్తం 1320 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా దాదాపు 80 శాతం ఇప్పటికే రైతులకు అందించామన్నారు.రైతులు కంగారుపడి షాపుల వద్ద పడిగాపులు ఉండాల్సిన అవసరం లేదని,సాగుకు సరైన సమయానికి యూరియా అందిస్తామని భరోసా కల్పించారు.

## రాయపర్తి మండలంలో 2025 పనుల జాతర

**ఎంపీడీవో కిషన్**



**రాయపర్తి ఆగస్టు 22 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారంనుండి పనుల జాతర 2025 కార్యక్రమంలో భాగంగా రాయపర్తి మండలంలోని 40 గ్రామాలలో పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది అని ఎంపీడీవో జి కిషన్ తెలిపారు . శు క్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుమారు 2,41,75,642 పనులు ప్రారంభించుటకు ప్రణాళిక రూపొందించడం జరిగింది అని అన్ని గ్రామాలలో కనీసం శుక్రవారం ఒక పనినైనా ప్రారంభించడం జరిగింది అన్నారు.ఇందులో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి రెండు కోట్ల ఎనిమిది లక్షల 36 వేలకు సంబంధించిన పనులు స్వచ్ఛభారత్ గ్రామీణ్ నుండి 33 లక్షల 38 వేలు సంబంధించిన పనులను ప్రారంభించే విధంగా ప్రణాళిక రూపొందించడం జరిగింది. ఇందులో ఎంపీడీవో , డి ఎల్ పి ఓ గారు ,ఎంపీవో, ఏపీవో ,ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు, అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్ లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఇంకుడు గుంతలతో పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

**- పంచాయతీ కార్యదర్శి రమేష్.**



**నల్లబెల్లి ఆగస్టు 22( ప్రజా జ్యోతి):**
ఉపాధి హామీ లో మంజూరైన ఇంకుడు గుంతలను పూర్తి చేసి పరిసరాల పరిశుభ్రతను పాటించాలని నల్లబెల్లి మండలం రామతీర్థం పంచాయతీ కార్యదర్శి రమేష్ లబ్ధిదారులను కోరారు ఆయన మాట్లాడుతూ రామతీర్థం గ్రామంలో ఉపాధి హామీ పథకం లో ఐదుగురికి ఇంకుడు గుంతలు మంజూరు కాగా శుక్రవారం ఇద్దరు లబ్ధిదారులు ముగ్గు పోసుకొని పనులు ప్రారంభించారనిఉపాధి హామీ ద్వారా ప్రతి ఇంకుడు గుంతకు రూ.6,600 అందించనున్నట్లు ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మి పాల్గొన్నారు.

# జిల్లాలోని గిరిజన సంక్షేమశాఖలో సి.ఆర్.టి ల (కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్) నియమానికి ధరఖాస్తుల ఆహ్వానం

**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :**
జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సి.ఆర్.టి ఎస్ జీ టి, పిఈటి, స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ పని చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హనుమకొండ లో ఉన్న జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి ప్రేమ కళ తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ ఖాళీలు 01, పీఈటి 01, ఎస్. జి. టి. 02, మొత్తంగా నాలుగు ఖాళీలు ఉన్నాయన్నారు. స్థానిక గిరిజన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, బాలికల పాఠశాలల్లో మహిళ అభ్యర్థులను నియమించడం జరుగుతుందన్నారు. 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు (వరుసగా 04 సంవత్సరములు) జనగాం జిల్లాలో చదివిన అభ్యర్థులు ఆ జిల్లా స్థానికులుగా పరిగణించబడతారన్నారు. ఎస్ జి టి కొరకు ఇంటర్మీడియేట్, డి.ఈడి, టెట్ పేపర్ -01తప్పని సరిగా పాస్ అయి ఉండవలెను, స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ బి ఎస్ సి., బిఈడి తో టెట్ పాస్ అయి ఉండాలని, ఫిసికల్ ఎడ్యుకేషన్ టీచర్ కొరకు యూజిడీపీఈడి/ బిపిఈడి ట్రైనింగ్ పాస్ అయి ఉండాలన్నారు. జనగాం జిల్లా స్థానిక అభ్యర్థులను వ్రాత పరీక్ష, డెమో పరీక్ష ద్వార ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. గతంలో దిగువ పేర్కొన్న విషయంలో సి. ఆర్.టి లుగా పని చేసిన అభ్యర్థులకు దరఖాస్తు చేసికొనుటలో ప్రోత్సాహం ఇవ్వబడుతుందన్నారు. ఈనెల 21వ తేదీ నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది ఈనెల 30 సాయంత్రం 5.00 గం.ల వరకు ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సరైన ధ్రువ పత్రాలతో పూర్తి చేసిన ధరఖాస్తులను హనుమకొండ లోని అంబేద్కర్ భవనం ఎదురుగా, అశోక కాలనీలో ఉన్న జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

# అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**తొర్రూరు, ఆగస్ట్ 22 ( ప్రజా జ్యోతి ):**
అంగన్వాడి కేంద్రాలను గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఏసిడిపిఓ విజయలక్ష్మి కోరారు. మండలంలోని అమ్మాపురం అంగన్వాడి సెంటర్ లో సామాజిక వేడుకలో భాగంగా శుక్రవారం చిన్నారులకు అక్షరభ్యాస కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం పంపిణీ చేసే సరుకులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బిడ్డ పుట్టగానే మురుపాలు పట్టించాలని,ఆరు నెలలు తల్లిపాలు సజీవ పౌష్టిక ఆహారంగా పరిగణించబడతాయని అన్నారు. గర్భిణీలు, బాలింతలు ఆకుకూర పాలు గుడ్లు మాంసం ఎక్కువ తీసుకోవాలని దీనివల్ల తల్లి శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. అంగన్వాడి సెంటర్ లలో ప్రభుత్వం పంపిణీ చేసే పౌష్టికాహారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్.కె గౌసియా, అంగన్వాడి టీచర్లు,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన విద్యార్థిని ఆచూకీ లభ్యం



**మరిపెడ,ఆగస్టు22(ప్రజాజ్యోతి):**
వసతి గృహం నుంచి పారిపోయినబాలిక జాడను పోలీసులు గంటల్లోనే ట్రాక్ చేసిపట్టుకున్నారు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లామరిపెడ మండల కేంద్రంలోని జ్యోతిబాపూలేబాలికల వసతి గృహంలో శుక్రవారం జరిగింది.వివరాల్లోకివెళితే..భూపాలపల్లి జిల్లాకు చెందినబంటు భాను శ్రీ స్థానిక జ్యోతిబాపూలే బాలికలవసతిగృహంలో ఐదవ తరగతి చదువుతోంది.కాగా విద్యార్థిని శు క్రవారం ఉదయం టిఫిన్సమయంలో పాఠశాల నుంచి కనబడకుండామిస్సైంది. కాసేపటికి బాలిక కనిపించని విషయంతోటి విద్యార్థుల ద్వారా తెలుసుకున్న ప్రిన్సిపాల్అనిత దేవి హుటాహుటిన మరిపెడ సర్కిల్ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ వద్ద ఫిర్యాదు చేశారు.వెంటనే స్పందించిన సీఐ ఎస్సై బొలగాని సతీష్ నుబాలిక ఆచూకీ చేయాల్సిందిగా ఆదేశించారు.పోలీసులు స్థానికంగా ఉన్న కూడళ్ల వద్ద సీసీలనుపరిశీలించగా బాలిక ఉదయం సుమారు ఎనిమిదిగంటల ప్రాంతంలో బస్టాండ్ వైపునకు పరిగెత్తడంగుర్తించారు. వెంటనే భూపాలపల్లి జిల్లాలోని వారికుటుంబ సభ్యులను అప్రమత్తం చేసి వారువరంగల్, హన్మకొండ, భూపాలపల్లి బస్టాండ్లోబాలిక కోసం ఆరాతీశారు.ఈ క్రమంలోమధ్యాహ్నం సుమారు ఒకటిన్నర ప్రాంతంలోభూపాలపల్లి బస్టాండ్లో బాలిక ఉన్నట్లు కుటుంబసభ్యులు గుర్తించి పోలీసులకు సమాచారంఅందించారు. దీంతో బాలిక మిస్సింగ్ కథసుఖాంతమైంది. అయితే బాలిక గత రెండు రోజులనుంచి పాఠశాలలో ఉండటం ఇష్టం లేదని ఇంటికివెళ్తానని తోటి విద్యార్థులతో చెప్పేదని బాలికలుతెలిపారు.

# బీజేపీ నాయకుల ముందస్తుఅరెస్టులను ఖండిస్తున్నాం

-మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజుగౌడ్

**టేకుమట్ల ఆగస్టు 22 ప్రజాజ్యోతి న్యూస్:** రాష్ట్రంలో కొన్ని వర్గాల వారు మార్వాడీ గో బ్యాక్ అనే కృత్రిమ ఉద్యమంతోతెలంగాణలోఅశాంతికిప్రయత్నిస్తున్న దుశ్చర్యలకు పాల్పడే వర్గాలను వదిలేసి బీజేపీ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం హాస్యాస్పదంగా ఉందని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్ అన్నారు.ఇద్దరి వ్యక్తుల మధ్య జరిగిన గొడవకు ప్రాంతీయతత్వం అంటగట్టి, బతుకుదెరువు కోసం రాష్ట్రానికి వచ్చి ఇక్కడి సమాజంతో కలిసిమెలిసి జీవిస్తున్న మార్వాడీ లపై కొన్ని వర్గాలు ముఖ్యంగా హిందూ వ్యతిరేక భావజాలం గల శక్తులు,కమ్యూనిస్ట్ భావజాలం గలవారు, ప్రాంతీయతత్వం లేకపోతే పబ్బం గడవని బిఆర్ఎస్ లాంటి ప్రాంతీయ పార్టీలు ద్వేషాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నారాయన్నారు.పది రోజుల క్రితం హైదరాబాద్ లో మహబూబ్నగర్ కి చెందిన ఒక హిందూ కట్టెల వ్యాపారి మూలంగాతమ వ్యాపారం సరిగా జరగట్లేదని నలుగురు ముస్లింలు మహబూబ్నగర్ వ్యక్తిని హత్య చేసారు.ఆ హత్య పై ఇప్పుడు మార్వాడీ గో బ్యాక్ అని కృత్రిమ ఉద్యమానికి ప్రయత్నం చేస్తున్న ఈ హిందూ ద్రోహులు,ముస్లింగో బ్యాక్ అని ఉద్యమం చేయలేదు. ఈహిందూ ద్రోహులుప్రాంతీయవాదులుఎప్పుడూ'రోహింగ్యా గో బ్యాక్,బంగ్లాదేశీ గోబ్యాక్,లేదా'పాకిస్తానీ గోబ్యాక్'అనిఉద్యమాలు చేయలేదు కానీ దేశ భక్తులైనమార్వాడీలను గో బ్యాక్ అంటున్నారు. అంటేవాళ్లనిజస్వరూపం ప్రజలు గమనిస్తున్నారు.దేశంఅందరిది,ఎవరైనా ఎక్కడైనా జీవనం కొనసాగించవచ్చు, వ్యాపారాలుపెట్టుకోవచ్చు,బతుకుదెరువు




చూసుకోవచ్చు.అది రాజ్యాంగం కల్పించిన హక్కు.మండలంలో బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడి ప్రజలతో కలిసిమెలిసి జీవనం కొనసాగిస్తున్న వారికి బీజేపీ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.
అరెస్టు అయిన వారు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గాజుల అజయ్,మండల నాయకులు చిలుక ప్రణీత్,దానవేని చిన్న కుమార్,తదితరులు ఉన్నారు.

# జాతీయ ఆరోగ్య బృందం మండలంలో సందర్శన

**మరిపెడ,ఆగస్టు22(ప్రజాజ్యోతి):** మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరియు అనేపురం ప్రజా దవాఖాన ను జాతీయ ఆరోగ్య బృందం మహబూబాబాద్ జిల్లా సందర్శన లో భాగంగా డాక్టర్ వరుణ్ విజయ్ రావడం జరిగింది.డాక్టర్ వరుణ్ విజయ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉన్న ల్యాబ్,ఫార్మసీ,ఓపీ,ఐపీ,బిపి,షుగర్ పేషెంట్స్ వివరాలు,టీబీ,లేప్రోసి, ఇమ్యూనైజేషన్ వివరాలు డాక్టర్ రవి ని అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో చేసే ప్రతి పని ఆన్లైన్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ రవి,నర్సింగ్ సూపరింటెండెంట్ విజయ లక్ష్మి, పీహెచ్ఎన్




మంగమ్మ,డీపీవో నీలోహన, స్టాఫ్ నర్స్ పద్మ,మిడ్ లెవెల్ హెల్త్ ప్రోవిడర్ సౌజన్య,ఏఎన్ఎంఎస్ కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎదుటి వారికి సేవ చేయడానికి అసలైన సంతృప్తి

**టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా**

**సుధీర్ రెడ్డి**

**బిల్లా శివాని రెడ్డి స్మారకార్థం మహిళా సంఘ సభ్యులకు హైజినిక్ మినరల్ వాటర్ క్యాన్లను పంపిణీ**




**రాయపర్తి ఆగస్టు 22 ప్రజా జ్యోతి:** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి,టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని స్వర్ణ భారతి మండల సమాఖ్య కార్యాలయంలో బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోమండల మహిళా సంఘం వి వో అధ్యక్షురాలకు 60 హై జెనిక్ మినరల్ వాటర్ క్యాన్లను అందజేసినబిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూబిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాలనూ మరింత విస్తరింప చేస్తామని తెలిపారు,ఎదుటివారికి సేవ చేయడంలోనే అసలైన సంతృప్తి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలోఆకుల సురేందర్ రావు, మాచర్ల ప్రభాకర్,ఎండీ నయీమ్,మచ్చ రమేష్, ఏ పీ ఎం రవీందర్,ఎం.ఎస్ అధ్యక్షురాలు నీరజ,యాదగిరి, దేవేంద్ర,మునిత,రామారావు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# శుభానంద దేవి ఆలయంలో లక్ష పుష్పార్చన





**కాళేశ్వరం, ఆగస్టు 22, ప్రజాజ్యోతి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలోని అనుబంధ ఆలయ శుభానంద దేవి అమ్మవారికి శ్రావణమాసం చివరి శుక్రవారం రోజున ఆలయ ఉప ప్రధాన అర్చకులు పనకంటి పాణింద్రం శర్మ వేదమంత్రాల మధ్యలో లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో భక్తులు సామూహిక లలిత సహస్రనామ పారాయణం చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అమ్మవారికి జరుగుతున్న వివిధ రకాల పుష్పాలతో నిర్వహించిన లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని వీక్షించి పునీతులయ్యారు,అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మహేష్ తో పాటు వివిధ ప్రాంతాల భక్తులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపి ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**కాళేశ్వరం, ఆగస్టు 22ప్రజాజ్యోతి:** మహాదేవపూర్ మండల మాజీ ఎంపీపి గురుసింగ బాపు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలు



కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఐటి మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శు క్రవారంఆయన నివాసంలో అన్నారం మాజీ ఎంపీటీసి మంచినీళ్ల దుర్గయ్య, మాజీ సర్పంచ్ వేమునూరి రమా చంద్రశేఖర్ లు పరామర్శించిచారు. ఆయన ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో ఆకుదారి మల్లేష్, మాదరి రమేష్, వెన్నపురెడ్డి రాజశేఖర్ రెడ్డి, సోదరి సమ్మయ్య, తదితరులు ఉన్నారు.

# ధర్నాను విజవంతం చేయండి

**పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి**

**పెండింగ్ డి ఎ వెంటనే మంజూరు చేయాలి**

**అంగోత్ భద్రయ్య డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు**

**చెన్నారావు పేట ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై దశలవారి పోరాటంలో భాగంగా 23 న హైదరాబాద్ లో జరగే ధర్నా కు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజవంతం చేయాలని డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు అంగోత్ భద్రయ్య,ప్రధాన కార్యదర్శి ఉమాశంకర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా



మాట్లాడుతూ అనేక ఉపాధ్యాయ సంఘాలు ఐక్యతతో జూలై 23నుండి దశల వారిగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్నపటికీ రాష్ట్ర ప్రభుత్వంలో చలనం లేదన్నారు . పెండింగ్ బిల్స్ తో పాటు వాయిదా పడ్డ డి ఎ మరియు రిటర్మెంట్ పొందిన వారి పెన్షన్ మంజూరులాంటి ప్రధాన డిమాండ్ తో జరుపుతల పెట్టిన మహాధర్నా ను విజవంతంచేయడంలోఅందరుకలసిరావాలనిపిలుపునిచ్చారు.కార్యక్రమం లో యాకయ్య,రవి,రాజు,మంజుల రాణి ,కట్టస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించడమే లక్ష్యం

**-ములుగు మొబైల్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండి మహిపాల్**

**- నూతన కమిటీ ఎన్నిక**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా మొబైల్ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించడమే తమ లక్ష్యమని మొబైల్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండి మహిపాల్ అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో మొబైల్ షాప్స్ యజమానుల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహిపాల్ ఎన్నికవగా గౌరవాధ్య క్షుడిగా గుండెబోయిన శ్రీనివాస్,ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ రియాజ్,అంకం సంజీవ్ కుమార్,ప్రధాన కార్యదర్శులుగా వేములపల్లి రాజు,ఎండి అబ్బాస్, కోశాధికారి ప్రశాంత్ రెడ్డి లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ..మొబైల్ వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు, వినియోగదా రులకు మెరుగైన సేవలు



అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మొబైల్ వ్యాపారులు పాల్గొని ఎన్నికలను విజయవంతం చేశారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ నూతన కార్యవర్గం ధన్యవాదాలు తెలిపారు.

# పల్లెల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**



**చిట్యాల( ప్రజా జ్యోతి) ఆగస్టు 22:** పల్లెలను అభివృద్ధి, కి విస్తృతంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనులు చేపడుతుందని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. అభివృద్ధి పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లు కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. వెంకట్రావుపల్లి సీలో 5 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, రైతు వేదిక దగ్గర 40 లక్షలతో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్, మూడు లక్షలతో కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు ప్రతి ఇంటికి మౌలిక వసతులు అందించడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం అని అన్నారు పల్లెల సమగ్రాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, గత పది ఏళ్లు పరిపాలించిన బిఆర్ఎస్ గ్రామాలను నిర్వీర్యం చేసిందన్నారు. ప్రతి గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పరుస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు కాంగ్రెస్ నేతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ప్రజల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం

**ప్రతీ ఇంటికి మౌలిక వసతులు అందించడమే సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయం**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**టేకుమట్ల ఆగస్టు 22 ప్రజాజ్యోతి న్యూస్:** పల్లెల్లో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పంచాయతీరాజ్ మరియుగ్రామీణాభివృద్ధి శాఖ తెలంగాణ ఆధ్వర్యంలో పల్లెల్లో పనుల జాతరకార్యక్రమాన్ని చేపడుతున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.మండలంమందలోరిపల్లి గ్రామంలో శుక్రవారం రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ను కలెక్టర్ రాహుల్ శర్మ కార్వే తో కలిసి ప్రారంభించారు. అనంతరం జీపీ ప్రాంగణంలో కలెక్టర్,ఎమ్మెల్యే మొక్కలను నాటి నీరు పోశారు.గ్రామ పంచాయతీ సెక్రటరీ, స్పెషల్ ఆఫీసర్ కు ఎమ్మెల్యే శాలువా కప్పి,పూల బొకే ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లెల్లో ప్రజల అభ్యున్నతికి ప్రజాప్రభుత్వం విస్తృతంగా అభివృద్ధి పనులు చేస్తోందని అన్నారు.ప్రతీ ఇంటికి మౌలిక వసతులు అందించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.గత పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ గ్రామాలను నిర్వీర్యం చేసిందన్నారు.గ్రామీణ ప్రాంతాలకు నిధులు కేటాయించకుండా వివక్ష చూపించడంతో చాలా గ్రామాలు



అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,డిఆర్డిఓ బాలకృష్ణ,డిపిఓ శ్రీలత,పిఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు,ఎంపీడీవో అనిత,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,కృష్ణారెడ్డి,సంపత్ రావు,శాస్రాల కిరణ్,తదితరులు పాలుగోన్నారు.

# ఎమ్మెల్యే గండ్రను ఘనంగా సన్మానించిన అంగన్వాడి టీచర్లు స్కూల్ పిల్లలు

**ప్రజాజ్యోతి ప్రతినిధి రేగొండ ఆగస్టు 22:** రేగొండ మండల కేంద్ర అంగన్వాడి సెంటర్ కు చెందిన టీచర్లు పిల్లలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.పండగ జాతర కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి కలిసి గడిపల్లె గ్రామ అంగన్వాడి భవన నిర్మాణానికి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణానికి రు.12 లక్షల వ్యయంతో పనులకు శంకుస్థాపనకు రాగా, గడిపల్లె అంగన్వాడి సెంటర్ టీచర్ ఎడెల్లి సునీత ఎమ్మెల్యేను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణానికి రూపాయలు 12 లక్షల వ్యాయామంతో పనులకు శంకుస్థాపన చేసాము అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 2 వేల 199 కోట్ల రూపాయలతో ఒక లక్ష 1999 వేల పనుల జాతర ను రాష్ట్ర వ్యాప్తంగా ఒకటే రోజు పనులను మొదలు పెట్టడం జరిగిందన్నారు.

ఈ పనుల జాతరలో అందరూ కూడా సకాలంలో పనులు పూర్తి చేయాలని అన్నారు.అలాగే ఈరోజు 2 వేల 199 కోట్లరూపాయలతో ఈ రాష్ట్రం వ్యవసాయానికి తోడ్పడుతుందని అన్నారు. పంట పొలాలకు ఎడ్లబండ్లు పోవడానికి పోవడానికి ఇబ్బందులు పడకుండా మట్టి మురము పోసి గ్రావెల్ రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే వర్షాకాలంలో మీ గ్రామాలలో వాడలలో ప్రజలు అందరూ పరిశుభ్రంగా ఉండాలని చుట్టుపక్కల మురికి నీరు నిలువ ఉండకుండా ఉంచుకోవాలని తెలియజేశారు. పరిశుభ్రత పాటిస్తే ఎలాంటి మలేరియా డెంగ్యూ మొదలగు రోగాలు రావని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాలకు చెందిన అధికారులు కాంగ్రెస్ నాయకులు స్కూల్ టీచర్లు పిల్లలు అంగన్వాడీ టీచర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**-ఉత్సవ కమిటీ సభ్యులతోసమావేశం -రఘునాథపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి**




**రఘునాథపల్లి, ఆగస్టు 22( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించాలని రఘునాథపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులతో శుక్రవారం రూరల్ పోలీస్ కార్యాలయంలో వివిధ మతాల పెద్దలతో పాటు గణేష్ ఉత్సవా సమితి సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి. మాట్లాడుతూ పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన వివరించారు.దరఖాస్తులు ఆన్లైన్లో ఏ విధంగా చేసుకోవాలని విషయాన్ని సూచించారు.ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారే విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసే వారు విధిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసి అనుమతి పొందాలన్నారు గణేష్ మండపాల్లో నిలిపే ప్రతి విగ్రహానికి ఆన్లైన్లో అనుమతి తప్పనిసరి ఉండాలన్నారు గణేష్ మండపాల్లో వినాయక విగ్రహాలు ప్రతిష్ఠ నవరాత్రుల తర్వాత నిమజ్జనాలు సందర్భంగా సందర్భంగా డీజే లు ఏర్పాటు చేయటానికి అనుమతి లేవన్నారు నిబంధనలకు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ప్రతిరోజు మండలంలోని అన్ని గ్రామాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.కార్యక్రమంలో రఘునాథ్ పల్లి సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పనుల జాతర పనుల జాతర కార్యక్రమంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వర్ధన్నపేట: 22 ఆగస్టు 2025(ప్రజా జ్యోతి):** ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి గ్రామాలు అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన **పనుల జాతర – 2025** కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధి లోని దివిటిపల్లి గ్రామంలో శుక్రవారం ఎంజిఎన్ఆర్ఈజిస్ క్రింద 12 లక్షల రూపాయల వ్యయంతో నూతన అంగనవాడి భవన నిర్మాణానికి, 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించే కడారిగూడెం గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవితో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎంజిఎన్ఆర్ఈజిస్ ఉపాధి హామీ కూలీల లబ్ధిదారులకు పశువుల కొట్టం, మామిడి తోట పెంపకపు మంజూరు పత్రాలు ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్య శారద అందజేశారు.తదనంతరం వన మహోత్సవంలో భాగంగా స్కూల్ ఆవరణలో వారు మొక్కలను నాటారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్లకు ధీటుగాఅంగన్వాడి స్కూల్ లను అందుబాటులోకి తీసుకొని వచ్చి పిల్లలు వస్తువులు, రంగులు గుర్తుకు పట్టే విధంగా శిక్షణ అలాగే ఊర్లో పిల్లలను అంగన్వాడిలో వదలి వారి పనులకు వెళ్తారు కావున అంగన్వాడి వర్కర్ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు.ఈ నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి మనమే నిర్మాణం చేసుకుందాం అన్నారు. గ్రామస్తులు ఎవరు పిల్లలను ప్రైవేట్ స్కూల్ లకు పంపద్దనీ ప్రభుత్వ స్కూల్లో అని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రైవేట్ స్కూల్ల ధీటుగా ప్రభుత్వ స్కూల్లను తీర్చిదిద్దుతు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళున్నారన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక సుమారు 18 నెల్ల కాలంలో విద్యార్థుల కోసం 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తీసుకొని రావడం జరిగింది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ గ్రామానికి 12 ఇందిరమ్మ ఇళ్లలను కేటాయించడం జరిగింది అన్నారు. అందులో సుమారు ఇప్పటికి 9 ఇండ్లు నిర్మాణ పూర్తి చేసుకుని విధంగా ఉన్నాయిన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి 3500 ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించగా నాది దళిత నియోజకవర్గం నాకు ఇంకో 1500 ఇండ్ల కేటాయించామని సీఎం రేవంత్ రెడ్డి గారిని, మంత్రి పొంగులేటి రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా **జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద** మాట్లాడుతూ గ్రామీణ ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న అభివృద్ధి పనులు మరింత పారదర్శకంగా ఉండేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.పనుల జాతర కార్యక్రమాల్లో భాగంగాపంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం 25 కోట్ల 31 లక్షల రూపాయల అభివృద్ధి పనులను ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించుకోవడం, శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందన్నారు.అందులోమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం క్రింద 11కోట్ల 14 లక్షల రూపాయల వ్యయంతో 3003 పనులైన పశువుల కొట్టాల నిర్మాణం కోళ్ల షెడ్లు, గొర్రెల షెడ్లు, కొత్త వ్యవసాయ బావుల నిర్మాణం పండ్ల తోట గల పెంపకం చెక్ డాములు అజోలా పిట్లో నిర్మాణాలకు వాళ్లు శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందని, వాటర్ షెడ్ ద్వారా 3.97 కోట్ల రూపాయల వ్యయంతో 254 పనులైన ఫారం పాండ్స్, చెక్ డ్యామ్ ల నిర్మాణం, స్వచ్ఛభారత్ గ్రామీణ్ పథకం కింద 7.26 కోట్ల రూపాయల వ్యయంతో 2870 పనులైన మరుగుదొడ్లు కమ్యూనిటీ సోక్ పిట్ వేస్ట్ నిర్వహణ, అదేవిధంగా పంచాయతీరాజ్ ద్వారా 3 కోట్ల రూపాయల వ్యయంతో గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి కేంద్రాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పథకంలో ఎక్కువ రోజులు పని చేసిన కుటుంబాలకు, నిబద్ధతతో పని చేసిన వర్కర్లు పారిశుద్ధ్య కార్మికులకు కలెక్టర్, ఎమ్మెల్యే లు సన్మానించారు.ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో యూరియాకు బదులుగా నానో యూరియా లిక్విడ్ డ్రోన్ తో స్ప్రే చేసే విధానంపై వ్యవసాయ శాఖ రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామిరెడ్డి, డిడబ్ల్యు ఓ రాజమణి, పంచాయితీ ఈఈ ఇజ్జగిరి, వర్ధన్నపేట ఏఎంసీ ఛైర్మన్ నరకుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# బ్యారేజ్ బ్యాక్ వాటర్ తో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

**బిజెపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శేఖర్.**



**కాళేశ్వరం, ఆగస్టు 22, ప్రజాజ్యోతి:** మహాదేవపూర్ మండలం లోని అన్నారం సరస్వతి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తో నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని బిజెపి మండలశాఖ ఎస్సి సెల్ అధ్యక్షుడు శేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం అన్నారంసరస్వతి బ్యారేజ్ బ్యాక్ వాటర్ తో చంద్రుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 300 ఎకరాల లో పత్తి పంట నష్టాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అన్నారం సరస్వతి బ్యారేజ్ బ్యాక్ వాటర్ ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, బ్యాక్ వాటర్ వచ్చే ప్రాంతంలో కరకట్ట నిర్మించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే ఎకరాకు 50 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారాన్ని అందించి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కిషన్, కార్యదర్శి శ్రీకాంత్, అన్నారం గ్రామ శాఖ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షుడు లక్ష్మణ్, ఆదిరెడ్డి, రాజయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.

# కొలువు దీరిన ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన కమిటీ

**నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**



**అయినవోలు ఆగస్టు 22(ప్రజా జ్యోతి):**
ఐనవోలు మల్లికార్జున స్వామి దేవస్థాన నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు మరియు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు గారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు,ఎమ్మెల్యే గారికి, చైర్మన్ గారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందచేయడం జరిగింది..అనంతరం నూతన కమిటీ సభ్యులతో ఆలయ ఈఓ ప్రమస్వీకారం చేయించగా ఆలయ నూతన చైర్మన్ గా ఎన్నికైన కమ్మగోని ప్రభాకర్ గౌడ్ గారిని మరియు కమిటీ సభ్యులను ఎమ్మెల్యే గారు మరియు టీజీ క్యాబ్ చైర్మన్ గారు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధికి పెద్దపీట

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**ప్రజాజ్యోతి ప్రతినిధి రేగొండ:**ప్రజా పాలనలో ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని కొనసాగుతోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో అంగన్వాడి కేంద్రం, ఇంకుడు గుంత నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చిన్నారులు పుష్పం గుచ్చం అందచేసి స్వాగతం పలికారు.అనంతరం మాట్లాడుతూ మండలంలో సుమారు 305 పనులను ప్రారంభించామని అన్నారు.వర్షా కాలంలో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూడాలని దొమలతో మలేరియా, వైరల్, డెంగ్యూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.పరిశుభ్రత బాధ్యతగా తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో రైతులకు ఇబ్బంది లేకుండా ఆయకట్టు వరకు గ్రావెల్ రోడ్లు నిర్మిస్తున్నమన్నారు. గ్రామాలు,మండలాలను కనెక్ట్ చేసే రోడ్లు డబుల్ రోడ్లు గా, నాలుగు లైన్ ల రోడ్లు గా విస్తరణ చేపడతామని అన్నారు.**వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధి పనులు అభినందించిన ఎమ్మెల్యే – ఆలయానికి సీసీరోడ్డు, పోచమ్మ గుడి పునర్నిర్మాణానికి హామీ**మండల కేంద్రంలో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం వేణుగోపాల స్వామి ఆలయ ఆర్చ్ నిర్మాణాన్ని పరిశీలించి శిల్పుల పని విదానాన్ని అభినందించారు. శిల్పులతో మాట్లాడి ఆలయ పనుల గురించి అడిగి తెలుసుకొని దాత సీతా రాం రెడ్డి చేస్తున్న కృషిని అభినందించారు.వేణుగోపాల స్వామి ఆలయానికి సీసీ రోడ్డు నిర్మాణానికి అంచనా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పోచమ్మ గుడిని సందర్శించి గుడి పునర్నిర్మాణానికి 10లక్షలు రూపాయలు మంజూరు చేస్తున్నానని అన్నారు. పరిసరాల్లో సెంట్రల్ లైటింగ్ కూడా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మరోసారి ఆలయాలను సందర్శించి వాటి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్వేత, ఎంపీడీవో వేంకటేశ్వర రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, పి ఎ సి ఎస్ చైర్మన్ విజ్ఞాన్ రావు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సయ్య, రేగొండ టౌన్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఎడ్ల మల్లారెడ్డి, సీనియర్ నాయకులు బాబురావు, పున్నం రవి, నాయకులు మేకల భిక్షపతి, శంకరయ్య, కోలేపాక సాంబయ్య, రఘు, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల స్థానిక సమస్యలపై పట్టింపు లేని ప్రభుత్వాలు

- రైతులకు సరిపడా యూరియా, పంట రుణాలు తక్షణమే అందించాలి
- గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలి
- సీజనల్ వ్యాధుల నివారణకు విరివిగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలి
- నర్సంపేట ఆర్డీవో ఆఫీస్ వద్ద ఎంసిపిఐ(యు) ధర్నాలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**నర్సంపేట/ప్రజాజ్యోతి:**
స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విస్మరించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధి ప్రదర్శించకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు. ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)-ఎం సి పి ఐ (యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షత వహించగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ వర్షాకాల సీజన్లో రైతులు ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై ముందస్తు ప్రణాళికలను రూపొందించి అందుకు తగిన విధంగా కావలసిన సౌకర్యాలను సిద్ధం చేసుకోవాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అది విస్మరించి రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నాయి తప్ప చిత్తశుద్ధితో సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం లేదని దాంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజానికం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రధానంగా రైతులు తాము వేసిన పంటల కోసం ఎన్నడూ లేని విధంగా యూరియా కావాలని గంటల తరబడి క్యూ లైన్ లలో నిలబడిన దొరకని పరిస్థితి నెలకొన్నదని కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను తప్పుదోవ పట్టించే విధంగా కావలసినంత యూరియా నిల్వలు ఉన్నాయని కొరత లేదని చెప్తూనే ఇంకోవైపు కేంద్రం వల్లనే కొరత ఏర్పడిందని చెప్పు రైతులను గందరగోళపరుస్తూ కావాల్సిన అంత యూరియా మాత్రం అందించడం లేదని ఇది రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్న చిత్తశుద్ధి అని విమర్శించారు. ఇప్పటికైనా తక్షణమే రైతుల సరిపడా యూరియా అందించాలని కోరారు. అలాగే రైతులకు కావాల్సిన పంట రుణాలు ఎక్కడా ఏ బ్యాంకు ఇవ్వడం లేదని తక్షణమే బ్యాంకర్ల సమావేశం ఏర్పాటు చేసి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట




వేసిన ప్రతి రైతుకు పంట రుణం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.అలాగే వర్షాకాల సీజన్లో గ్రామీణ పట్టణ ప్రాంతాలన్నీ నీరు నిలిచి చెత్తాచెదారంతో దుర్గంధంగా మారి దోమలు ఈగలు క్రిమి కీటకాలతో సీజనల్ వ్యాధుల బారిన పడుతున్న కనీసం బ్లీచింగ్ ఫాగింగ్ పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదని తక్షణమే స్థానిక సంస్థలకు ప్రత్యేక నిధులు కేటాయించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపించాలని అలాగే మున్సిపల్ వార్డుల్లో గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల బారిన పడిన ప్రజలకు తగిన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు అధికార యంత్రాంగం ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలందరికీ మంజూరు చేయాలని పేదల నివాస స్థలాలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. సమస్యలపై ప్రభుత్వ యంత్రాంగం స్పందించకపోతే ఎక్కడికి అక్కడ ప్రజా పోరాటాలు తప్పవని హెచ్చరించారు. అనంతరం స్థానిక ఆర్డిఓ ఉమా రాణికి సమస్యలతో కూడిన మెమోరాండాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి,రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న,వంగల రాగసుధ, ఏఐకేఎఫ్ జిల్లా కార్యదర్శి కుసుంబా బాబూరావు, నాగెల్లి కొమరయ్య, సింగతి మల్లికార్జున్, కేశెట్టి సదానందం,డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, డివిజన్ నాయకులు కలకోట్ల యాదగిరి,అల్లి సాబ్,దామ సాంబయ్య, మార్త నాగరాజు, అనుమాల రమేష్,కర్నే సాంబయ్య స్వరూప, సునీత, హరిబాబు, సామ్యూల్, గణిపాక బిందు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు పంపిణీలో కానరాని మండల రెవెన్యూ సిబ్బంది- తనుగులు అంబేద్కర్



**నర్సంపేట/ప్రజాజ్యోతి:**
నర్సంపేట మండలంలో రేషన్ కార్డ్ పంపిణీలో మండల రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో కాంగ్రెస్ కార్యకర్తలు పంచుతున్న రేషన్ కార్డులు దీన్ని తీవ్రంగా ఖండిస్తున్న రూరల్ మండల అధ్యక్షులు, నర్సంపేట రూరల్ మండలంలోని అర్హులైన రేషన్ కార్డు లబ్ధిదారులకు కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి రేషన్ కార్డులు పంచడం పై అదే విదంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇండ్లు గ్రామాల్లో కడుతున్నారు అర్హులైన పేదలకు కాకుండా కాంగ్రెస్ పార్టీ. కార్యకర్తలకు మాత్రమే ఇండ్లను మంజూరు చేస్తున్నారు గ్రామాలలో అర్హులైన పేదలకు మాత్రమే ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము.ఇందిరమ్మ ఇండ్ల పేరుతో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మేమే ఇండ్లు ఇస్తున్నామని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు మీద వీరు దరఖాస్తు చేసి ఇందిరమ్మ ఇండ్లు అని పేరు పెడుతున్నారు. వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని తీవ్రంగా ఖండించి దానిపై నర్సంపేట ఎమ్మార్వో కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ అధికారులు పంచడంలో నిర్లక్ష్యం వహిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అప్పజెప్పడం పై తీవ్రంగా మండిపడుతూ నర్సంపేట ఎమ్మార్వో ని కలిసి భారతీయ జనతా పార్టీ రూరల్ మండల కమిటీ వినతి పత్రం అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి,జిల్లా పార్టీ నాయకులు గాదుగోని అనిల్,మండల పార్టీ జనరల్ సెక్రెటరీ బట్టు మదన్, ఉపాధ్యక్షులు భూసాని సుదర్శన్ పురాని రమేష్, గోలి యుగంధర్,హర్షవర్ధన్, పుట్ట రోహిత్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పింగళి రాజిరెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం

**వర్ధన్నపేట ఆగస్టు 22(ప్రజా జ్యోతి):**
అనారోగ్యంతో మృతి చెందిన పింగళి రాజిరెడ్డి పార్థివ దేహానికి కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం నివాళులర్పించారు. వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన పింగళి రాజిరెడ్డి అనారోగ్యం తో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం మృతుడి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం మాట్లాడుతూ రాజిరెడ్డి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో పింగళి రమేష్ రెడ్డి, లెక్కల వాసుదేవ రెడ్డి, కరిమిళ్ల సంపత్ రావు, జన్నపురెడ్డి దేవేందర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, మేరుగు ఎల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రెస్ రిలీజ్.తేదీ.22-8-2025.ఏటూరు నాగారం మండలం.ములుగు జిల్లా.

## -అభివృద్ధి పనులను చేసేందుకే పనుల జాతర-పనుల జాతర కార్యక్రమం 2025

## - చిన్నబోయినపల్లిలో ఘనంగా ప్రారంభం- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
వివిధ రకాల అభివృద్ధి పనులను చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పనుల జాతర కార్యక్రమమని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు.శుక్రవారం ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామ పంచాయతీలో పనుల జాతరను జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలిసి ఘనంగా ప్రారంబించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఉపాధిహామీ పథకానికి (ఈజిఎస్) సంబంధించి మొత్తం 266 పనులు చేపట్టబడి ఉన్నాయని, వాటిని గ్రామ ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 10ప్రతి కార్మికుడు రోజుకు రూ. 307 లబ్ధి పొందే అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నబోయినపల్లి గ్రామపంచాయతీలో రైతులకు క్యాటిల్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన, ఇంకుడు గుంతల నిర్మాణం, నీటి సంరక్షణ కార్యక్రమాల ను ప్రారంభించారు. అదేవిధంగా, వ్యక్తిగత పనుల కింద పౌల్ట్రీ షెడ్లు, నాడెపు కంపోస్ట్ పిట్లు, అజోల్ల పెంపకం, ల్యాండ్ డెవలప్మెంట్, హార్టికల్చర్ ప్లాంటేషన్, టాయిలెట్ నిర్మాణాలు మొదలైన కార్యక్రమాలు చేపట్టాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో ప్రతి కుటుంబానికి చెందిన సభ్యులు జాబ్ కార్డు వినియోగించుకొని ఉపాధి హామీ పథకం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని అన్నారు. కొత్తగా ఎవరికైనా పనులు కావలసిన సందర్భంలో, సంబంధిత అధికారులు అవసరమైన సహాయం అందిస్తారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో అత్యుత్తమంగా పనిచేసిన కార్మికులు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకానికి సేవలందించిన వారు, పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొన్న దివ్యాంగులు తదితరులకు కలెక్టర్ శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్,ఎంపిఓ,ఏపిఓ,స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మా అమ్మ చావు కారణంజైలు సూపరింటెండెంట్

### సూపరింటెండెంట్ సస్పెండ్ చేయాలని కుల సంఘాల ధర్నా



నర్సంపేట/ప్రజాజ్యోతిఃనర్సంపేట పట్టణ చెందిన పెంద్యాల సుచరిత (మృతురాలు) కుమార్తె పెంద్యాల సుక్షిత 15సం,మా అమ్మగారైన పెంద్యాల సుచరిత ను ఈ నెల 12వతీ దిన సుబేదారి పోలీసు స్టేషన్, హనుమకొండ పోలీసులు కస్టడికి తీసుకొని ఒక నేరంపై,13వ తేదీన నర్సంపేట మహిళ సబ్ జైలు తరలించారు. మా అమ్మ సుచరిత రిమాండ్ ఖైదీగా జైలులో అడుగు పెట్టి నప్పటి నుండి జైలు అధికారిణి శృతి లాటితో కొట్టినట్లు, ఆహారము పెట్టకుండా మానసికంగా హింసించి అనారోగ్యము పాలయినప్పటికీ ఆసుపత్రికి తీసుకెళ్లకుండా నిర్లక్ష్యము వహించి, వారము రోజుల పాటు హింస గురి చేసిందని,తోటి మహిళా ఖైదీల ద్వారా నాకు తెలిపింది. అయితే త్వరలో బెయిలు వస్తుందని ఎదురు చూస్తున్న తరుణంలో 21-08-25 ఉ" సుమారు 10 గం?లకు మహిళా అధికారికి జైల్ సూపరింటెండెంట్ కాడికి వచ్చిన సుచరిత నాకు కడుపు నొప్పి వస్తున్నది మేడం అని చెబితే దురుసుగా ప్రవర్తించింది.మీకు ఎందుకు కడుపు నొప్పి వస్తుందని తోటి మహిళ ఖైదీలతో వంటి పై రెండు బకెట్లతో నీరు పోపించి భూతులు తిడుతూ లాటితో కొట్టిందని అక్కడ ఉన్న ఖైదీ మహిళలు అందరూ చూశారని తెలిసింది.మా అమ్మా పెంద్యాల సుచరిత " రిమాండ్ మరణాన్ని" పై కోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని,లోపల అనగా జైల్లో జరిగిన మా అమ్మ హత్యకు సంబంధించి,నిఘా మెరాల సిసి ఫుటేజీలు పరిశీలించాలని దాని ఆధారంగా వాస్తవ విషయాలను పరిగణంలోకి తీసుకోవాలని వేడుకుంటున్నాను. తల్లిదండ్రులు లేక అనాధనైన నేను 10 వతరగతి చదువుతున్న నేను నాకు ఉండటానికి ఇల్లు,ఇంటి స్థలం లేదు, జైలు అధికారుల నిర్లక్ష్యం, హింస కారణంగా మృతి చెందిన మా అమ్మ పెంద్యాల సుచరిత కుటుంబానికి (50,లక్షలు) నష్ట పరివారము చెల్లించాలని నాచదువుకు ప్రభుత్వమే బాధ్యత వహించి నా జీవితానికి భరోసా కల్పించాలని కోరుకుంటున్నాను. మా అమ్మ అనుమానాస్పద మృతిపై సమగ్ర విచారణ జరిపించి నాకు తగిన న్యాయం చేయాలని ప్రార్థిస్తున్నాను.

## ఆర్టీసీ ఆదాయం పెంపుకు కృషి చేయాలి

### కరీంనగర్ ఈడి సాల్మన్ రాజు

**తొర్రూరు, ఆగస్ట్ 22 ( ప్రజా జ్యోతి ):** ఆర్టీసీ సంస్థ ఆదాయం పెంపుకు సిబ్బంది కృషి చేయాలని ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడి సాల్మన్ రాజ్ తెలిపారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపోను కరీంనగర్ జోన్ ఈడీ సందర్శించారు.ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, కొత్త రూట్ లకు బస్సుల ఏర్పాటు, వస్తున్న ఆదాయంపై ఈ డీ తొర్రూరు డి ఎం పద్మావతి ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన గేట్ సమావేశంలో వీడి మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్ల పాత్ర కీలకమని తెలిపారు. రవాణా వ్యవస్థలో అతిపెద్ద సంస్థ అయిన ఆర్టీసీ నిత్యం వేలాదిమంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చుతుందని తెలిపారు. డ్రైవర్ గా విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.వ్యసనాల జోలికి వెళ్ళవద్దని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలన్నారు. ఆర్టీసీ ఆదాయం పెంపుకు సిబ్బంది కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలోనే ఉత్తమ రీజియన్ గా వరంగల్ ను నిలిపేందుకు సిబ్బంది తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఐ రజిత, ఎంఎఫ్ విజయ్ కుమార్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



## శిలపలకం వేసారు...రోడ్డును మరిచారు

### -బిక్కోజినాయక్ తండా నుండి బాల్ నాయక్ రోడ్డును పరిశీలించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయచందర్ రెడ్డి





**సంగెం,ఆగస్టు22(ప్రజాజ్యోతి):** మండలంలోని బిక్కోజినాయక్ తండా నుండి బాలునాయక్ తండా వరకు వెళ్లే రోడ్డు మొన్నటి అకాల వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతిందని శుక్రవారం రోజున బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి స్థానిక బీజేపీ నాయకులు గ్రామ ప్రజలతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామ ప్రజలు తమ పొలాల వద్దకు వెళ్లాలన్నా తండాల మధ్య రాకపోకలు జరుపుకోవాలన్న రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కాలంలో అప్పటి మంత్రి సత్యవతి రాథోడ్,అప్పటి ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఈ రోడ్డుకు హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణానికి భూమిపూజ చేసి శిలాఫలకం మాత్రమే వేసారని,కానీ పనులు ఎక్కడా ముందుకు సాగలేదని విమర్శించారు. తండ ప్రజల ఓట్లు మాత్రమే వాడుకోవడం తప్ప,అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చూపారని ప్రశ్నించారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే, అధికారులు స్పందించి పనులు పూర్తి చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దామరప్పుల చంద్రమౌళి,గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సపవాట్ మహేందర్ నాయక్,మొలుగూరి శ్రీనివాస్,గోనే ముకుందం, పైడి,సుమన్,కాగితాల సాయికుమార్ మోహన్ నాయక్,సుమన్ నాయక్,నవిన్ నాయక్,మురళి నాయక్,పైడి,శివ నాయక్,రాజేష్ నాయక్ సుమన్ నాయక్,ఓడెల శంకర్ స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుమ్మర సంఘం మండల కమిటీ నియామకం

### - అధ్యక్షుడిగా ప్రసాద్

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా సర్వాయిపేటకు గ్రామానికి చెందిన చేతరాసి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మండల కమిటీని ఇంచార్జ్ తాటికంటి రవికుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా చంద్రమౌళి, మహిళా అధ్యక్షురాలిగా కవిత, ఉపాధ్యక్షుడిగా రాజేష్, కోశాధికారిగా నవీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కుమ్మరులా ఐక్యతకు కులస్తుల అందరిని ఏకతాటి మీదికి తీసుకురావడంతో పాటు సంఘం బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా భాద్యుల సహకారంతో మండల కమిటీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని




అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా భాద్యులు కొండపర్తి ఇస్తారు, నాంపల్లి అయిలయ్య, ఆకారపు శంకర్, చిలువేరు సుధీర్, కూనారపు రఘు తదితరులు పాల్గొన్నారు.

## షోయబుల్లాఖాన్‌కు టీయూడబ్ల్యూజే(ఐజేయూ)ఘన నివాళి



**కొత్తగూడ ఆగస్టు 22 ప్రజాజ్యోతిః** కొత్తగూడ : తెలంగాణ మట్టిబిడ్డ, ప్రజల కోసం పనిచేసిన జర్నలిస్టు,అక్షర అగ్ని కణం, షోయబుల్లాఖాన్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (టీయూడబ్ల్యూజే) ఐజేయు కొత్తగూడ మండల కమిటీ శుక్రవారం కొత్తగూడ మండల కేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీ ఆవరణంలో ఘనంగా నివాళులు అర్పించారు. నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా జర్నలిజానికి అంకితమైన షోయబుల్లాఖాన్ పోరాట పటిమ నేటి తరం జర్నలిస్టులకు ఆదర్శం అని టీయూడబ్ల్యూజే (ఐజేయూ)మండల అధ్యక్షుడు ఎస్.కె.సల్మాన్ పాషా కొనియాడారు. నిజాం నావాబు ప్రజా వ్యతిరేక విధానాలను వార్తల రూపంలో సమాజానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి షోయబుల్లాఖాన్ తన ప్రాంత విముక్తి కోసం ఎన్నో అటుపోట్లను ఎదుర్కొని పనిచేశారని, అందుకే తెలంగాణ సమాజం ఆయన చేసిన సేవలను మరచిపోరని పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో ఐజేయూ జిల్లా నాయకులు జంగాల వినయ్ కుమార్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరశు రాములు, మండల ఉపాధ్యక్షులు గోగు విజయకుమార్, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్,నరేష్, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, తాటి సుదర్శన్, బిక్షపతి, దేవేందర్, వెంకటేశ్వర్లు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నివారణ పై సమీక్ష సమావేశం



**వరంగల్ సిటీ, ఆగస్టు 22(ప్రజాజ్యోతి):**
జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ అధికారి కార్యాలయంలో వరంగల్ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా జిల్లాలో టీబి వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి తెమడ, ఎక్సరే ద్వారా పరీక్షలు నిర్వహించి ఫలితాలను నిశ్చయ్ పోర్టల్ లో నమోదు చేసి తగు చికిత్సలు అందించాలని తెలిపారు. ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు ప్రతి ఒక్కరు ప్రజలకు టీబి వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించి వ్యాధులకు గురికాకుండా చేయాలని అన్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్ డాక్టర్ బ్లేస్సి మాట్లాడుతూ ఇంటెన్సిఫైడ్ టీబీ క్యాంపెయిన్ ప్రోగ్రామ్ వరంగల్ జిల్లాలో అమలు చేయడానికి గతంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ ఆధ్వర్యంలో వైద్యాధికారులకు, సిబ్బందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఇంటెన్సిఫైడ్ టీబీ క్యాంపెయిన్ విస్తృతంగా నిర్వహించి ముందుగా అన్ని గ్రామాలలో ఉన్న 60 సంవత్సరాలు పైబడిన వారు, డయాబెటిక్ వ్యాధిగ్రస్తులు, పొగ తాగే వారు, మద్యం సేవించే వారు, గత ఐదు సంవత్సరాల టిబీ వ్యాధిగ్రస్తులు మరియు వారి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించి వారికి టీబీ పరీక్షలు నిర్వహించాలని, టిబీ పాజిటివ్ ఉన్నవారికి వెంటనే ట్రీట్మెంట్ మొదలుపెట్టి డిబిటి అందేలా చూడాలని అన్నారు. టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆచార్య మాట్లాడుతూ టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి చికిత్సలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ ప్రకాష్, డబ్ల్యుఎచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ బ్లేస్సి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆచార్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రశాంత వాతావరణంలో వినాయక నవరాత్రులు జరుపుకోవాలి

**- ఏ జే మిల్స్ కాలనీ పోలీస్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్**



**వరంగల్ సిటీ, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):**
వినాయక మండపాల నిర్వాహకులు శాంతియుత వాతావరణంలో గణపతి నవరాత్రులను నిర్వహించుకోవాలని మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్ సూచించారు. శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్, ఏఎస్పి ఆదేశాల మేరకు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక ఉత్సవ కమిటీలు మరియు డీజే ఓనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ బొల్లం రమేష్ మాట్లాడుతూ గణపతి నవరాత్రులలో శబ్ద కాలుష్యం చేసే డీజే లకు అనుమతి లేదని అన్నారు. ఇట్టి నియమాన్ని అతిక్రమించి ఎవరైనా డీజేలు ఏర్పాటు చేస్తే వారిపై చట్ట రిత్యా చర్య తీసుకోబడుతుందని హెచ్చరించారు. అంతేకాకుండా ఉత్సవాలలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, గణపతి నిమజ్జనం పూర్తయ్యే వరకు పోలీసు వారితో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఈ వినాయక చవితి పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకుందామని కోరారు. కార్యక్రమంలో మిల్స్ కాలని సబ్ ఇన్స్పెక్టర్లు శ్రావణ్, మహేష్, రమేష్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలకు నాణ్యమైన విద్య సేవలు అందించాలని ప్రభుత్వ ఉద్దేశం

**ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

**పాలకుర్తి ఆగస్టు 22/ ప్రజా జ్యోతి /**
గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రాథమిక ఆరోగ్య సేవలు పొందాలని మండల లోని ముత్తారం గ్రామంలో 20 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సేవలు పొందాలని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగిందని వారి సౌకర్యార్థం ముత్తారం గ్రామం నుండి పాటిని తండా వరకు బ్రిడ్జిని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి,ఏఎంసి మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ ఎఫ్ఎస్ సి ఎస్ చైర్మన్ అడ్డూరి రవీందర్రావు, నల మాస రమేష్ ,భాస్కర్, కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ యాక సోమయ్య, మాజీ దేవస్థాన చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, ఆది నారాయణ, ఎస్సీ సెల్ జలగం కుమార్, గోనె మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శేర్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావుకి ఘన సన్మానం

**వరంగల్ సిటీ, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):**
వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ గా శుక్రవారం ఎర్రబెల్లి ప్రదీప్ రావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త, న్యాయవాది శేర్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రదీప్ రావుని కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఎర్రబెల్లి ప్రదీప్ రావు ప్యానెల్ నూటికి నూరు శాతం విజయాన్ని సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఇది బ్యాంకు వాటాదారులకు ప్రదీప్ రావు పట్ల ఉన్నటువంటి నమ్మకానికి నిదర్శనం అని అన్నారు. భవిష్యత్తులో ప్రదీప్ రావు నాయకత్వంలో బ్యాంకు మరింత అభివృద్ధి చెంది రాష్ట్రవ్యాప్తంగా సేవలందించాలని కోరారు. ప్రదీప్ రావు ప్యానల్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కర్నే రవీందర్, అప్పరాజు కనకయ్య, అంకతి రాజేందర్, తాడెం కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ మెడికవర్ లో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం

**వరంగల్ సిటీ, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):**
వరంగల్ మెడికవర్ హాస్పిటల్ లో ప్రమీలా అనే 58 ఏళ్ల మహిళ తీవ్రమైన కడుపు నొప్పి, మలంలో రక్తం రావడం, అధిక జ్వరం, సెప్సిస్‌తో అత్యవసర పరిస్థితిలో ఆసుపత్రిలో చేరారు. ఆమెకు అనుభవజ్ఞులైన గ్యాస్ట్రోఇంటెస్టినల్ విభాగం వైద్యుల పర్యవేక్షణలో పూర్తి స్థాయి పరీక్షలు (సీటీ స్కాన్, కొలనోస్కోపీ) నిర్వహించగా, పెద్ద పేగు భాగంలో రక్తప్రసరణ ఆగిపోవడంతో పేగు కణజాలం (లార్జ్ బోవెల్ సెగ్మెంట్) దెబ్బతినడం జరిగిందని నిర్ధారణ అయ్యింది. తక్షణమే అత్యవసర శస్త్రచికిత్స (లాపరోటమీ) చేసి, దెబ్బతిన్న పెద్ద పేగు భాగాన్ని తొలగించి, ఆరోగ్యకరమైన పేగు భాగాలను మళ్లీ కలిపారు. ఇలాంటి సందర్భాల్లో సాధారణంగా స్టోమా (బయటకు మలద్వార మార్గం) ఉంచాల్సి ఉంటుంది. అయితే, డా. సునీల్.ఎన్ శస్త్రచికిత్స నైపుణ్యంతో ఆ అవసరాన్ని తప్పించి, రెండో శస్త్రచికిత్స నుండి రోగిని రక్షించారు. ఆపరేషన్ తర్వాత రోగి విజయవంతంగా కోలుకొని, ఎలాంటి పెద్ద సమస్యలు లేకుండా డిశ్చార్జ్ అయ్యారని ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులు తెలిపారు.

## సీతారాంపురం గ్రామంలో వైద్య శిబిరం

**- వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి - డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ డాక్టర్ క్రాంతికుమార్**

**వెంకటాపురం,ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :**
సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ క్రాంతి కుమార్ అన్నారు.శుక్రవారం వెంకటాపురం మండలంలో పర్యటించిన ఆయన ఎదిర పి. హెచ్.సి వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు.అనంతరం ఆలుబాక సబ్ సెంటర్ సీతారాంపురం గ్రామంలోని స్కూల్,అంగన్వాడి సెంటర్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పాల్గొన్నారు.సిబ్బంది ఇంటింటి మలేరియా సర్వే చేసి డ్రమ్ముల్లో,గోళాల్లో నిల్వ ఉన్న నీటిని పారబోసి గుంటల్లో టిమోపాస్ మందు చల్లారు.వైద్య శిబిరంలో 52 మందిని పరీక్షించి జ్వరంతో ఉన్న రోగులను గుర్తించి రక్తపూత సేకరణ రోగనిర్ధారణ పరీక్షలు ఆర్డిటి చేసి మందులు పంపిణీ చేశారు. సెప్టెంబర్ లో డెలివరీకి ఉన్న గర్భవతికి ప్రసవ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపై వైద్యాధికారి సలహాలు సూచించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి గ్రామస్తులతో మాట్లాడుతూ..పరిసరాలను పరిశు



భ్రంగా ఉంచుకోవాలని,కాసి చల్లార్చిన నీటిని తాగాలని,జ్వరం,ఇతర వ్యాధులు సోకిన వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు రావాలని,ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు,గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో బి మనోహర్(ఎం.ఎల్.హెచ్.పి) కోటిరెడ్డి(హెచ్. ఈ. ఓ)రాఘవులు(హెచ్.ఏ)మోహన్ కృష్ణ (హెచ్.ఏ)రాజేష్ (హెచ్.ఎ)పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

**బిఆర్ఎస్ పార్టీతోనే నియోజకవర్గం అభివృద్ధి.**

**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలవాలి.**

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**




**నల్లబెల్లి ఆగస్టు 22 (ప్రజా జ్యోతి ):** బిఆర్ఎస్ పార్టీతోనే నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిపించుకోవాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు శుక్రవారం దుగ్గొండి మండలంలోని రేకంపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు క్రియాశీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకొని బిఆర్ఎస్ పార్టీలో చేరినారు.కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఇందిరమ్మ కమిటీ మెంబర్ సొసైటీ మాజీ డైరెక్టర్ఇజ్జగిరి రాజయ్య, ఇజ్జగిరి కుమారస్వామి, ఇజ్జగిరి రంజిత్ ,గాదం సాంబయ్య పొన్నం రాజు,పొన్నం రాంబాబు.కానుగుల కుమారస్వామి,కానుగుల బాబు.బొమ్మరబోయిన సాంబయ్య,ఇమ్మడిమల్లయ్య,ఈసంపల్లి విల్సన్,కొలుగూరి ఆగస్టిన్,భాషబోయినరాజు,కొలమూరిబాబు.తోకల రాజిరెడ్డి.లకు బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న నియోజకవర్గంలో ఆశించినంత అభివృద్ధి జరగడం లేదు, రైతుల కష్టాలు తీరడం లేదు,శాసనసభ్యుడిగానేను తెచ్చిన నిధులతోనే నియోజకవర్గంలో అభివృద్ధిపనులు జరుగుతున్నాయి గెలిచిన ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కోసం కొత్తగా ఎలాంటి నిధులు తీసుకురాలేదు. భవిష్యత్తులో నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలు గెలుచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినే రాజేశ్వరరావు, నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజకుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిలి, క్లస్టర్ ఇంచార్జ్ మెరుగు రాంబాబు, శంకేసి కమలాకర్, భూరీరచంద్ గౌడ్, బొమ్మగాని వెంకన్న, గ్రామ సీనియర్ నాయకులు పింగిలి మోహన్ రెడ్డి, సొల్లేటి కొమరారెడ్డి, గ్రామ అధ్యక్షులు నీరటి మురళి, గ్రామ మాజీ సర్పంచ్ ఇమ్మడి యుగంధర్ ఎంపీటీసీ రంపీసనోని రతన్, తౌటి రవి, శానబోయిన నరసింహ స్వామి, ఉపసర్పంచ్ బోరాల లింగన్న, శివాజీ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన రాజకుమార్, మాజీ వార్డ్ నెంబర్ శానబోయిన నరసింహా స్వామి, కానుగుల రాంబాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంద శ్రీనివాస్, కొలుపురి భాస్కర్, గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములు

**- పట్టించుకోని సంబంధిత అధికారులు**

**- ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా భూముల క్రయ,విక్రయాలు**

**- జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి**



**వెంకటాపురం ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :**ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సమగ్ర విచారణ జరిపించాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర డిమాండ్ చేశారు.శుక్రవారం వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం ఆవరణలో జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాయిదొర పాల్గొని మాట్లాడుతూ..మండల వ్యాప్తంగా గ్రామ కంఠం భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని గతంలో ములుగు సబ్ కలెక్టర్ గా పనిచేసిన పి.వి గౌతమ్ ఐఏఎస్,వెంకటాపురం ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వే నిర్వహించి సరిహద్దుల్లో దిమ్మలను ఏర్పాటు చేస్తే,వాటిని కూల్చేసి ఆ భూములను గిరిజనేతరులు ఆక్రమిస్తున్నారని ఆరోపించారు.ఇదంతా అధికారులు దృష్టికి తీసుకువెళ్ళినా పట్టించుకోకపోవడం విడ్డూరం అని ఎద్దేవా చేశారు.ఆ భూములను రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తి ఆక్రమించుకొని వెంచర్లు వేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు చేస్తున్నారని అన్నారు.ఇదంతా సంబధిత అధికారులకు సమాచారం తెలిసిన నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవరించడం సరికాదని హెచ్చరించారు.ఆ భూముల ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు రూ.కోట్ల రూపాయల పైనే ఉంటుందని అన్నారు.ఏజెన్సీలో 1/70 చట్టానికి విరుద్ధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న గిరిజనేతరులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.5వ షెడ్యూల్డు చట్టాలను గౌరవించి ఆదివాసీ భావితరాల భవిష్యత్తు కొరకు భూములను కాపాడాలి కోరారు.లేని పక్షంలో జిఎస్పి సంఘం ఆధ్వర్యంలో పూర్తి ఆధారాలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి రాస్తారోకో నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జీఎస్పీ మండల గౌరవ సలహాదారు పూనెం మునీశ్వరావు,సూర్యనారాయణ పాల్గొన్నారు.

# పెద్దిని విమర్శించే హక్కు అధికార పార్టీ నాయకులకు లేదు

**రైతుల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులకు రైతుల సమస్యల పట్ల బాధ్యత లేదా**

**బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇన్చార్జి బోడ మురళి నాయక్**



**చెన్నారావుపేట ఆగస్టు 22( ప్రజా జ్యోతి):** రైతుల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు రైతుల యూరియా కష్టాల పైన నిర్లక్ష్యం వహిస్తే, బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడిగా రైతుల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుంటే అవగాహన లేదని మాట్లాడటం అధికార పార్టీ నాయకుల అజ్ఞానానికి నిదర్శనం. రైతులు గత నెల రోజులుగా తమ కుటుంబాలతో సహా పిల్లలు, వృద్ధులు గంటల తరబడి సొసైటీ గోదాముల వద్ద క్యూ లైన్ లలో నిలబడి యూరియా బస్తాల కోసం ఎదురు చూస్తుంటే కనీసం వారికి యూరియా బస్తాలు ఇప్పించలేని అవివేకులకు సూటి ప్రశ్న ముందుగా మీరు నియోజకవర్గంలోని రైతులకు సరిపడా యూరియా అందించాలి రాష్ట్రానికి, జిల్లాకు, నర్సంపేట నియోజకవర్గానికి ఎంత యూరియా అవసరమో ముందస్తుగా ప్రణాళికలు వేయని అసమర్థులు. అంతేకాక ప్రజాప్రతినిధులుగా చలామణి అవుతూ తిరగడం రైతుల దురదృష్టమో... వారు చేసుకున్న పాపమోయూరియా కొరత ఉందని మీ ముఖ్యమంత్రి, మీ మంత్రులు, మీ ఎమ్మెల్యేలే ఒకవైపు చెప్పుకుంటూ తిరుగుతున్నారు. రాష్ట్రంలోని రైతులంతా రోడ్లమీద రాస్తారోకోలు, ధర్నాలు చేస్తుంటే రైతులకు అండగా ఉండాల్సిన అధికార పార్టీ నాయకులు రైతులను అవమానిస్తూ మాట్లాడడం సిగ్గుచేటుగా ఉంది.గత పది సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నప్పుడు రాష్ట్రానికి ఎంత యూరియా అవసరం రాష్ట్రంలో ఎంత విస్తీర్ణం సాగులో ఉన్నది ముందే ప్రణాళికలు వేసి రైతులకు ఎలాంటి కష్టాలు లేకుండా యూరియా అందించారు. ఆనాడు రైతులకు లేని యూరియా కష్టాలు ఎందుకు వస్తున్నాయి దీనికి మీ అసమర్థత కారణం కాదా అధికారంలో ఉన్న లేకున్నా మా నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి నియోజకవర్గంలో నిత్యం రైతులకు, ప్రజలకు అందుబాటులో ఉండి, బాధ్యత గల ప్రతిపక్ష నాయకునిగా ప్రజల సమస్యలపైన నిత్యం పోరాడుతూనే ఉంటాడు నియోజకవర్గ అభివృద్ధి కోసం రైతుల కోసం మా నాయకుడు సుదర్శన్ రెడ్డి చెక్ డ్యాంలు, బ్రిడ్జిలు,వ్యవసాయంతీకరణ పథకం, పాకాల ప్రాజెక్టు, మెడికల్ కళాశాల, రైతులకు పంట నష్టపరిహారం సాగు తాగునీరు అందించి నియోజకవర్గం అభివృద్ధి చేశారు.రాష్ట్రంలోని రైతులు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెడితే యూరియా తెప్పించడం చేతకాక కేంద్రం పైన నెట్టి వేసి తప్పించుకు తిరగడం న్యాయమా...ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులకు రైతుల సమస్యల పట్ల కనీస బాధ్యత లేకుండా వ్యవహరించడం పద్ధతిగా లేదు. ఇకనైనా తమ అధికార పార్టీ బలాన్ని ఉపయోగించుకుని సరిపడా యూరియా బస్తాలను తెప్పించి క్యూ లైన్ లలో నిలబడకుండా రైతులకు అందించాలని డిమాండ్ చేస్తున్నాను.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- వెంకటాపురం ఎస్సై కే తిరుపతిరావు**

**వెంకటాపురం ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో మతసామరస్యంతో విజయవంతంగా జరుపుకోవాలని వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు పిలుపునిచ్చారు.శుక్రవారం వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు,వివిధ మత పెద్దలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పండగలు మన సంస్కృతికి,ఐక్యతకు ప్రతీకలని,వాటిని సోదర భావంతో జరుపుకోవాలని అన్నారు.ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.వినాయక మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని తెలిపారు.గణేష్ నవరాత్రులలో డీజే సిస్టములకు ఎలాంటి అనుమతి లేదని అన్నారు.ప్రజలు పర్యావరణ రహితమైన మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హిందూ,ముస్లిం,క్రిస్టియన్ మతాలకు సంబంధించిన పెద్దలు పాల్గొన్నారు.



# నూతన సి ఐ ని కలిసిన ధర్మసామాజ్ పార్టీ నాయకులు




**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 22:** గణపురం మండల కేంద్రంలో నూతనంగా మూడు మండలాలకు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సి ఐ కర్ణాకర్ రావు ని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్చా నీ అందించి, శాలువాతో సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి ,గాంధీ నగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఇంజపెల్లి విక్రమ్, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్ ,ఖండే సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు ప్రొజెక్టర్ బహూకరించిన గ్రీన్ కో సంస్థ




**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** కొడకండ్ల మండలంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాల హరిజనవాడ కొడకండ్ల పాఠశాలకు ప్రముఖ సంస్థ గ్రీన్ కో వారు శుక్రవారం ప్రొజెక్టర్ ని బహూకరించి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. శోభ మాట్లాడుతూ దీని వల్ల విద్యార్థులకు అన్ని రకాలుగా ఉపయోగపడుతుందని దీనిని విద్యార్థులందరూ వినియోగించుకోవాలని అన్నారు. పాఠశాల తరుపున గ్రీన్ కో సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తస్లీమా, రాజశేఖర్, ఏపిపిసి చైర్మన్ సైదమ్మ పాల్గొన్నారు.

## శాలివాహన సంఘం నూతన కమిటీ ఎన్నిక



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 22:**గణపురం శాలివాహన (కుమ్మరి) సంఘం మండల కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పిడిశెట్టి దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా కునారపు రఘు, ఉపాధ్యక్షుడిగా తరిగొప్పుల తిరుపతి, కోశాధి కారిగా ఆశాడపు దశరథం, సహాయ కార్యదర్శిగా ఎర్రారపు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా పెద్దపల్లి తిరుపతి, గౌరవ అధ్యక్షుడిగా ఆశాడపు రాజవీరు, గౌరవ సలహాదారులుగా ఆశాడపు నటరాజ్ లను ఎన్నుకున్నారు.

## బిజెపి నాయకుల అరెస్టులు అన్యాయం

**బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఊర నవీన్ రావు**




**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 22:**భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుల పిలుపు మేరకు శనివారం నిర్వహించబోతున్న చలో సెక్రటేరియట్ కార్యక్రమం సందర్భంగా పోలీసులు భయభ్రాంతులకు గురి చేస్తూ ముందస్తు అరెస్ట్ చేశారు బిజెపి గణపురం మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు బీజేవైఎం కలాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్,బిజెపి ఘనపురం మండల ఉపాధ్యక్షుడు మాధాసు మొగిలి నీ ముందస్తు అరెస్ట్ చేసి గణపురం పోలీస్‌స్టేషన్‌కి తీసుకువెళ్ళడం జరిగింది.ఈ అరెస్టులు కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాపాలనకు నిదర్శనం ఇలాంటి కేసులు ఎన్ని పెట్టినా, బీజేపీ నాయకులు వెనక్కి తగ్గరు అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించేవరకు మా పోరాటం ఆగదు.పోరాటమే మా శక్తి ప్రజలే మా బలం అన్నారు.

## అంబేద్కర్ భవనంఅప్పగించాలి



**చిట్యాల ( ప్రజా జ్యోతి ) అక్టోబర్22,** నూతనంగా నిర్మించిన అంబేద్కర్ భవనాన్ని అప్పగించాలని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగెందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు హాజరైన శాసనసభ్యులు ఘండ్ర సత్యనారాయణ రావు కి అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగె%శ%దర్ వినతి పత్రాన్ని అందజేశారు. నిర్మాణం పూర్తయి మూడేళ్లు కావస్తున్న అంబేద్కర్ భవనాన్ని నేటికి అప్పగించలేదని ప్రజలకు ఉపయోగపడే అంబేద్కర్ భవనం తక్షణమే అప్పగించాలని జన్నె యుగేందర్ వివరించారు. ఈ కార్యక్రమంలో చందర్ గుర్రం రాజమౌళి గుర్రం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయ పరికరాలకు దరఖాస్తు చేసుకోవాలి

**-మండల వ్యవసాయ అధికారి ఐలయ్య**



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 22 :** వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, మహిళా, చిన్నకారు, సన్నకారు రైతులకు సబ్సిడీ పై రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల వ్యవసాయ పనిముట్లు అందజేస్తుందని, మండలాల పరిధిలోని ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఐలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనల ప్రకారం అర్హత ఉన్న రైతులకే ఈ రాయితీ పరికరాలు అందజేస్తున్నామని, సెప్టెంబర్ 6వ తేదీ వరకు దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు, భూమి పట్టాపాస్ బుక్, కుల ధ్రువీకరణ పత్రం ట్రాక్టర్ పరికరాల కొసం ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పేపర్ల లను జిరాక్స్ ను మండలంలోని వ్యవసాయ శాఖ అధికారులు, ఏఈఓలకు అందజేయాలన్నారురాయితీపై బ్యాటరీ స్పేయర్లు 62, పవర్ స్పేయర్లు 20, రోటోవేటర్స్ 4, కల్టివేటర్లు 5, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ 1, బ్రష్ కట్టర్ 2, పవర్ టిల్లర్ 1, స్ట్రాబెలర్ 1, అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఐలయ్య విజ్ఞప్తి చేశారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

**-పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**సంగెం,ఆగస్టు22(ప్రజాజ్యోతి):** గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శుక్రవారం రోజున పనుల జాతర-2025 (పనుల ప్రారంభోత్సవం కొత్తగా ప్రారంభించే పనులకు భూమిపూజ కార్యక్రమం)లో బాగంగా మండలంలోని గ్రామాల్లో గ్రామపంచాయితీ అంగన్ వాడి భవనమునకు శంకుస్థాపన ప్రారంభోత్సవంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని,ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం తన ప్రధాన ధ్యేయం అని అన్నారు.గత ప్రభుత్వంలో శిలాఫలకాలికే పరిమితమయ్యారని,కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.గత ప్రభుత్వం అభివృద్ధి ముసుగులో దోచుకుతిన్నారని,కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల ఉపాధిని దెబ్బతీసే విధంగా నూతన మద్యం పాలసీ



**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** గీత కార్మికుల ఉపాధిని దెబ్బతీసే విధంగా నూతన మద్యం పాలసీ ఉందని, బాల్నే వెంకట మల్లయ్య కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్నారు. మండలంలోని రామవరం గ్రామంలో సంఘం కమిటీ హాల్ లో బొమ్మగాని వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మద్యం పాలసీ లిక్కర్ కంపెనీలకు, బడా వ్యాపారులకు లాభం చేకూర్చి లక్షలాది మంది ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తిని దెబ్బతీస్తుందన్నారు. 15 శాతం గౌడ్ లకు రిజర్వేషన్ వల్ల గౌడు లకు ఉపయోగ లేదని, కల్లుగీత వృత్తి చేసే వారికి ప్రయోజనం ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం వల్ల గీత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని కల్లుగీత కార్మిక సంఘం, గౌడ సంఘాలు ఆందోళన చేయగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చొరవతో గత టీఆర్ఎస్ ప్రభుత్వం గౌడులకు 15శాతం రిజర్వేషన్స్ ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గతంలో కంటే ఎక్కువ 25 శాతం ఇస్తామని చెప్పి ఎప్పటిలాగానే 15 శాతం ఇచ్చారు అది కూడా గతంలో వలె గౌడులకే ఇస్తామంటున్నారు. ఏ ప్రయోజనం కోసం రిజర్వేషన్స్ ఇచ్చారో అది నెరవేరదని అన్నారు. ప్రభుత్వం పునరాలోచించి ఇచ్చిన హామీ ప్రకారము 25శాతం ఇవ్వాలని అన్నారు. అది కూడా కల్లుగీత సొసైటీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ కు ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి చేయూత పథకం ద్వారా 4000 రూపాయలు ఇవ్వాలి కల్లుగీత కార్మికులందరికీ వృత్తికి ఉపయోగ పడే మోటార్ సైకిల్ వాహనాలని ఇవ్వాలని, రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికులకు సంక్షేమానికి 5 కోట్లు కేటాయించి టాడి కార్పొరేషన్ ని సమర్థవతంగా నిర్వహించాలని ప్రతి సొసైటీకి చెట్ల పెంపకానికి 5 ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలని ఉన్న 560 జీవో అమలు చేయాలని లేదా కొన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేజీకేస్ మండల అధ్యక్షుడు పనస చంద్రమౌళి మండల దేశగాని శ్రీశైలం, కార్యదర్శి పనస రాములు, టి సి ఎస్ అధ్యక్షులు గుండెబోయిన ఉప్పలయ్య, నర్మెట రాములు ఐలియ వెంకన్న, కప్పల లింగయ్య, పొడిచెట్టి వెంకన్న, బాల్నే వెంకన్న, నల్మాస సమ్మయ్య, ఎరుకల శ్రీనివాస్, బి సాంబయ్య బెల్లంకొండ సమ్మయ్య , ఎరుకల శ్రీనివాసు, తండా రవి, తండా ఉపేందర్, పల్లె సోమయ్య, బొమ్మగాని పెద్ద కొమురయ్య, బొమ్మగాని జనార్ధన్, బాల్నెమహేందర్ బొమ్మగాని వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాసం సందర్భంగా కోటగుళ్లలో గోమాతలకు పూజలు

**శివనామ స్మరణతో మార్మోగిన కోటగుళ్ళు**

**అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేసిన సిపి, సాయి చైతన్య, కీర్తి దంపతులు**



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 22:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లోశ్రావణమాసం చివరి శుక్రవారం కోట గుళ్ళు గోశాల గోమాతలకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రతి శ్రావణమాస చివరి శుక్రవారం గణపేశ్వరునికి భవానీ మాతకు నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య కీర్తి దంపతుల ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. వారు అందజేసిన పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా నందీశ్వరుని కి గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం పూలమాలలో పట్టు వస్త్రాలతో స్వామివారిని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణమాసం చివరి శుక్రవారం అమావాస్య పర్వదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల దేవాలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగాయి అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు మహిళలకు అమ్మవారి గాజులను అందజేశారు. స్వామివారికి భవాని మాతకు పట్టు వస్త్రాలు సమర్పించిన నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య, కీర్తి దంపతులకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు




**వరంగల్ సిటీ, ఆగస్టు 22(ప్రజాజ్యోతి):** వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ గా ఎర్రబెల్లి ప్రదీప్ రావు, వైస్ చైర్మన్ గా మంద జగన్నాథం ప్రమాణ స్వీకారం చేశారు. శుక్రవారం నగరంలోని కాశిబుగ్గలో గల బ్యాంకు ప్రధాన కార్యాలయం నందు ఎన్నికల అధికారి వాల్య నాయక్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎర్రబెల్లి ప్రదీప్ రావు కార్యవర్గ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 1995 లో ప్రారంభం అయిన ఇట్టి బ్యాంకు చిన్న స్థాయిలో ఉన్న రోజు పోటీ చేసి గెలిచాను. అప్పటి నుంచి దినదినాభివృద్ధి చేసి కొత్తగా 10 బ్రాంచ్ ను ఏర్పాటుచేశాను. కో ఆపరేటివ్ బ్యాంక్ లో రాజకీయాలను ప్రోత్సహించలేదు. ప్రస్తుతం బ్యాంకు 400 కోట్లతో ముందుకు దూసుకుపోతుంది. రాజకీయాలకు అతీతంగా బ్యాంక్ ను అభివృద్ధి చేస్తున్నాం. బ్యాంక్ తో రాజకీయం చేయకండి. వాటాదారుల మద్దతుతో 6 సారి గెలిచాము. వ్యాపారులను ఇబ్బందులకు గురి చేస్తే సహించం. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంక్ సేవలను విస్తరిస్తాము. ఓడిపోయిన వాళ్ల సహకారం తీసుకొని ముందుకు పోతాం. 5 సంవత్సరాలలో రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంక్ శాఖలను విస్తరిస్తాం. మహిళలకు కుడా ప్రత్యేక రుణం అందిస్తాం అని అన్నారు. కార్యక్రమంలో బ్యాంకు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి



**చెన్నారావుపేట ఆగస్టు 22( ప్రజాజ్యోతి):** చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ పాపయ్య పేట గ్రామాల్లో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతర ప్రారంభోత్సవ నూతన పనుల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా గ్రామంలో నూతన పనులకు శంకుస్థాపన చేసి పూర్తయిన పనులను ప్రారంభించారు ..జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపాధి కల్పించడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు రైతులకు ఉపాధి హామీ పథకంలో ఉద్యానవనం పంట సాగులో సబ్సిడీ ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు... రైతులు ప్రభుత్వ నుండి వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు ..అమీనాబాద్ గ్రామంలో 15 లక్షల పనులకు శంకుస్థాపన చేశారు..అలాగే పాపయ్యపేట గ్రామంలో సుమారు 20 లక్షల పనులకు శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు..ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఏపిడి స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఓ ఏపీఎం అధికారులు మార్కెట్ కమిటీ చైర్మన్ పీసీసీ సభ్యులు మండల అధ్యక్షుడు మండల నాయకులు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్లు మండల కమిటీ నాయకులు ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

# దోమలు పెరగకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

**- 40వ కార్పొరేటర్ మరుపల్ల రవి**



**వరంగల్ సిటీ, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. శుక్రవారం ప్రభుత్వం తలపెట్టిన డ్రైడే కార్యక్రమంలో భాగంగా బల్దియా మలేరియా విభాగం హెల్త్ అసిస్టెంట్ పెండ్యాల బాబు ఆధ్వర్యంలో డివిజన్ లోని ఉప్పరోని కుంట, ముకుంద కాలనీ, మంకీ ఫుడ్ కోర్ట్ ప్రాంతాల్లో నీరు నిల్వ ఉన్నచోట్ల ఇంటింటికి స్టిక్కర్ అంటించి ప్రజలకు కరపత్రములు ఇచ్చి వారికి అవగాహన కలిగించారు. నీరు నిల్వ ఉన్న పెద్ద పెద్ద గుంతలలో ఆయిల్ బాల్స్ ను వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రవి మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలం సీజన్లో ప్రజలు ఆరోగ్య సూత్రాలు పాటించి, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డివిజన్లో చాలామందికి అంటువ్యాధులు ప్రబలి టైఫాయిడ్, మలేరియా జ్వరాలతో బాధపడుతున్నారని ఇటువంటి వారు వెంటనే వైద్యులను సంప్రదించి వైద్యం పొందాలన్నారు. డివిజన్లో దోమలు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజలదేనన్నారు. ఇట్టి డ్రైడే కార్యక్రమంలో స్థానికులు ఉల్లి నాగరాజు, కవిత, ఉపేంద్ర, కలకోట్ల రమేష్, భాస్కర్, సుజాత లతో పాటు మలేరియా హెల్త్ అసిస్టెంట్ పెండ్యాల బాబు, సిబ్బంది ప్రదీప్ కుమార్, సాయి, ప్రసన్న, రాజు, సుధాకర్, సాంబమూర్తి, అనిల్ కుమార్ లు ఉన్నారు.

# పనుల జాతర - 2025 పారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పనుల జాతర – 2025 లో భాగంగా కొడకండ్ల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శంకుస్థాపన ప్రారంభించారు. మొండ్రాయి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని, మొండ్రాయి చర్చి నుండి మన్ పహాడ్ గ్రామం వరకు సుమారు రూ. 1 కోటి వ్యయంతో నిర్మించిన బిటి రోడ్డుకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఇంకుడు గుంతల పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అదే గ్రామానికి చెందిన రైతుకు పశువుల షెడ్డు ప్రొసీడింగ్ పత్రాలను అందజేసి రైతు సంక్షేమంపై ప్రభుత్వ కట్టుబాటును మరోసారి స్పష్టంచేశారు. అనంతరం బోడోనికుంటా తండా నుండి మొండ్రాయి వరకు సుమారు రూ. 1 కోటి 20 లక్షల వ్యయంతో నిర్మించిన బిటి రోడ్డుకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. నర్సీ తండా నుండి మోదుగుల తండా వరకు రూ. 1 కోటి వ్యయంతో నిర్మించిన బిటి రోడ్డుకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామానికి రహదారి, మౌలిక వసతులు, నీటి నిల్వ సౌకర్యాలు, ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు అందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. రోడ్లు, ఇంకుడు గుంతలు, పశుసంవర్ధక పథకాలు గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తాయి అని అన్నారు. కొడకండ్ల మండలంలోని పలు గ్రామాల్లో ఇంకుడు గుంతల పనులు కూడా ప్రారంభమవడంతో రైతులు, గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మరిపెడ హైస్కూల్ లో హైటెక్ శిక్షణ తరగతులు ప్రారంభం

**- శిక్షణను ప్రారంభించిన ప్రధానోపాధ్యాయులు అనంతరావు**




**మరిపెడ,ఆగస్టు22(ప్రజాజ్యోతి):** మరిపెడ ఉన్నత పాఠశాలలో ఖాన్ అకాడెమి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే విద్యాశిక్షణ తరగతులను ప్రధానోపాధ్యాయులు అనంతరావు గారు ప్రారంభించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతికతను వినియోగించుకుంటూ ఉన్నతరంగాలకుఎదగాలని,విద్యార్థులు సాంకేతిక అక్షరాస్యులుగా మారాలని అన్నారు. రిసోర్స్ పర్సన్ జనార్దనాచారి మాట్లాడుతు భవిష్యత్తంతా టెక్నాలజి యుగమే అని,విద్యార్థులు సాంకేతికలో పోటీ పడాలంటే ఉన్నత శిక్షణ అవసరమని అటువంటి శిక్షణను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని,ఈ శిక్షణను విద్యార్థులు సక్రమంగా విని యోగించుకోవాలని,ఈ శిక్షణ ఉపాధ్యాయులకు కూడా ఎంతో ఉపయుక్తమని అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయ కార్యదర్శి రాంమోహన్, ఉపాధ్యాయులు స్వప్న, ప్రకాష్,శౌరి, జహెదాబేగం,ప్రసాదరావు,బాబురావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగపర్చుకోవాలిజి

**పనుల జాతర ప్రారంభంలో- జిల్లా కాంగ్రెస్ నాయకులు**

**వంటికొమ్ము యుగంధర్ రెడ్డి**



**మరిపెడ,ఆగస్టు22(ప్రజాజ్యోతి):**ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగపరుచుకోవాలని,దాని ద్వారా లబ్ధిదారుడు ఆర్థికంగా అభివృద్ధి కావడానికి ఉపయోగపడతాయని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో మహాత్మా జాతీయ గ్రామీణ పథకంలో భాగంగా లక్ష రూపాయల తో నిర్మించిన పశువుల షెడ్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద మండలానికి 20 పశువుల షెడ్లు వచ్చినట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంత రైతులకు పశువులకు షెడ్లు లేక ఇబ్బంది పడుతున్న రైతులకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.రైతులు దీనిని దుర్వినియోగం చేయకుండా ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ ఆర్ పుల్లారావు,ఎంపీ ఓ సోమ్లా నాయక్,బి ఎఫ్ టి సంతోష్,పంచాయతీ కార్యదర్శి భూమా రెడ్డి (శ్రీలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి,కారోబార్ అలవాల యాదగిరి,అంగన్వాడీ టీచర్లు సంపూర్ణ, విజయలక్ష్మి,అలవాల సత్యవతి, లలిత,లబ్ధిదారుడు బోయిని వెంకన్న సునీత,గ్రామస్తులు జిన్నా లచ్చయ్య, బెస్త సంజీవరావు,జినక ఉపేందర్, జిన్నా మైసయ్య,జినక బాబు, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాలతో గోడలు నాని కూలిన ఇల్లు.



**నల్లబెల్లి ఆగస్టు 22( ప్రజా జ్యోతి):**వర్షాలతో గోడలు నాని ఇల్లు కూలిపోయిన ఘటన నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం గ్రామంలో జరిగింది. శుక్రవారం జరిగిన ఘటనను ఆర్ఐ కార్తీక్ సందర్శించి బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా తహసిల్దార్ ముప్పు కృష్ణ తెలిపిన ప్రకారం ఇటీవల కురిసిన వర్షాలకు ఇంటి గోడలు నాని గ్రామానికి చెందిన ఎలగందుల లక్ష్మీ ఇల్లు కూలిపోగా, ఇంటిలో నివసిస్తున్న వారికి ఎటువంటి హాని జరగలేదని తెలిపారు .విషయాన్ని జిల్లాకలెక్టర్ కు తెలియజేసినట్లు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## దసరా వరకు కళాశాలల మౌలిక వసతులు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం అమ్మ ఆదర్శ పాఠశాలల అభి వృద్ధిపై ప్రిన్సిపల్స్ మరియు కమిటీ చైర్మన్ లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మరియు జడ్పీసీఈవో ఇంచార్జ్ డిఆర్డిఓ రాంరెడ్డి ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి శ్రీధర్ సుమన్ పాల్గొని పాఠశాలల మౌలిక వసతుల ఏర్పాట్లపై సమీక్షించడమైనది. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 10 జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతులు సదుపాయాల తీరు ఎలా ఉంది అనేది ప్రిన్సిపల్స్ మరియు కమిటీ చైర్మన్ లను అడిగి తెలుసు కుని ఏర్పాట్లకు ప్రభుత్వం నుండి రూ .1.36 కోట్ల రూపాయలను ప్రిన్సిపాల్ ఎకౌంట్స్ కి బడ్జెట్ కేటాయించడం జరిగిందని, ఇట్టి బడ్జెట్ ను కమిటీ సభ్యుల మరియు కళాశాల ప్రిన్సిపల్స్ సహకారంతో కళాశాల అభివృద్ధి మౌలిక వసతుల ఏర్పాట్లు తదితర మౌలిక వసతుల పూర్తి కి ఇంజనీరింగ్ అధికారుల తో ముందస్తు ప్రణాళికల ఆమోదం తో దసరా వరకు కళాశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత ప్రిన్సిపల్స్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లను ఆదేశించారు. మౌలిక వసతులు ఏర్పాటుతో పాటు విద్యార్థిని విద్యార్థుల కు విలువలతో కూడిన క్రమశిక్షణ తో పాటు ఉన్నతమైన విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ వారిని ఆదేశించారు. ముఖ్యంగా పాఠశాలల్లో ఎలక్ట్రిసిటీ వైరింగ్, కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకు కంప్యూటర్ల ఆధునీకరించుటకు ఏర్పాట్లు, తాగునీటి సౌకర్యం లేని కళాశాలల్లో మిషన్ భగీరథ పైపులైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించి ఏర్పాట్లు చేయ వలసిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్ ను పాల్గొన్నారు.

## సామూహిక మరుగుదొడ్లు పశువుల పాక పనులు ప్రారంభం




**మహాముత్తారం,ఆగస్టు 22. ప్రజాజ్యోతి:** మండలంలోని 24 గ్రామపంచాయతీలలో పనుల జాతర 2025 కింద సోక్ పిట్స్ కమ్యూనిటీ సోక్ పిట్స్ మరియు కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్(సామూహిక మరుగుదొడ్లు),పశువుల పాక పనులు మొదలు పెట్టారు.ఇందులో భాగంగా మండల ప్రత్యేక అధికారి ఎం వెంకటేశ్వర్లు ముత్తారం మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో కమ్యూనిటీ సోక్ పిట్ మరియు సామూహిక మరుగుదొడ్లు మహిళా సంఘం భవనం పక్కన ముగ్గు పోయించి పనులు ప్రారంభం చేయించారు.మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ రహదారుల కింద (సి ఆర్ ఆర్ (గ్రాంట్) 24 రోడ్లు, గ్రామపంచాయతీ భవనములు మూడు, అంగన్వాడి భవనములు మూడు, సిసి రోడ్లు 3 , మేకలషెడ్లు తొమ్మిది, వానపాముల తయారీ ఒకటి, పండ్ల తోటల పెంపకం కింద 20, కమ్యూనిటీ సోక్ పిట్లు 18, మ్యాజిక్ సోక్ పిట్స్ 78, పనులు ఉన్నాయని తెలిపారు. వీటన్నిటిని కూడా ఈపనుల జాతర సందర్భంగా మొదలుపెట్టి పూర్తి చేయాలని అన్నారు.ఆయన వెంట పంచాయతీరాజ్ శాఖ డీఈ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు అదనపు కార్యక్రమ అధికారి ఎం కుమారస్వామి,ఏపిఎం మాధవి పంచాయతి సెక్రటరీ శ్రీకాంత్ క్షేత్ర సహాయకులు పద్మ,మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ,విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ నిర్లక్ష్యం విడనాడాలి




**పాలకుర్తి ఆగస్టు 22/ ప్రజా జ్యోతి /** విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి యుఎస్ పి సి ఆధ్వర్యంలో నేడు నిర్వహించే రాష్ట్ర ధర్నాను విజయవంతం చేయాలని యూఎస్ పిసి జిల్లా నాయకులు ఇమ్మడి అశోక్, సముద్రాల శేషగిరిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారంలో దాటవేత ధోరణినివిడనాడి,సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలన్నారు. పెండింగ్ డీఏలను వెంటనే చెల్లించాలని,సీపీఎస్ ను రద్దుచేసి, ఓపీఎస్ ను అమలు చేయాలని, 317 జీఓ వల్ల నష్టపోయిన ఉపాధ్యాయుల అందరినీ వారివారి సొంత జిల్లాలకు పంపించాలని, ఉద్యోగవిరమణ పొందిన ఉపాధ్యాయులందరికీ పెండింగ్ బకాయిలను వెంటనేచెల్లించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు జీఓ 25 ను సవరించాలని, సమగ్ర శిక్షఉద్యోగుల 29 రోజుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలన్నారు. టైంస్కేల్ ఇవ్వాలని, వివిధ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్, పార్ట్ టైంఅవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలని, నూతన జిల్లాలకు డీఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్కు డిప్యూటీ ఈఓ,నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృతసర్వీసు రూల్సు రూపొం దించి,తెలిపారు.ఈ కార్యక్ర మంలో మండల ఉపసీపీ నాయకులు వీరమల్ల బాబయ్య,,వెంకటేశ్వర్లు, చిదురాల శ్రీనివాస్, వెంకటేశం, వెంకట నరసయ్య ,సూర్య ప్రకాష్, బుచ్చయ్య, కమలాకర్ రెడ్డి, శ్రీనివాస్ ,మంజుల, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండలో జరిగే ఆదివాసీ హాక్కుల బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

**బయ్యారం, ఆగస్టు 22. ప్రజా జ్యోతిః**
ఆదివాసీ హక్కులు,వ్యవస్థల కార్పొరేటీకరణ,కగార్ హత్యాకాండ,కాల్పుల విరమణ అంశంపై ఈ నెల 24 న ఆదివాసీ హక్కుల పోరాట ఐక్య వేదిక అధ్వర్యంలో హన్మకొండ అంబేద్కర్ భవన్ లో జరిగే బహిరంగ ను విజయవంతం చేయాలని బయ్యారం మండల ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక అధ్వర్యంలో శుక్రవారం బయ్యారం మండలం కొత్తపేటలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షులు.రమణాల లక్ష్మయ్య,తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు.వట్టం ఉపేందర్ మాట్లాడుతూమధ్యభారత దేశంలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ లకు కట్టబెట్టడంకోసం దండకారణ్యంలోని ఆదివాసీలను,ఆదివాసీల పక్షాన పోరాడుతున్న మావోయిస్టులను ఆపరేషన్ కగార్ పేరిట అంతమొందించాలని పాసిస్ట్ బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని అన్నారు.గత రెండున్నర దశాబ్దాలుగా మధ్యభారతాన్ని ప్రభుత్వాలు యుద్ధభూమిగా మార్చేశాయి.అనేక ఆపరేషన్ల పేరుతో మోడీ,అమిత్ షా ప్రభుత్వం ఆదివాసులపై హత్యాకాండను కొనసాగిస్తూ మహిళలపై అత్యాచారాలు హత్యలు చేస్తూ అడవి నుండి ఆదివాసులను వెళ్లగొట్టి,బహుళ జాతి కంపెనీలకు, కార్పొరేట్ శక్తులకు అపారమైన ఖనిజ సంపదను అప్పనంగా అప్పజెప్పి ప్రయత్నంలో భాగంగానే ఆదివాసీలను



నిర్వాసితులుగా చేస్తున్నారన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి మనిషికి జీవించే హక్కు ఉందని,కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ ప్రజల జీవించే హక్కును కాలరాస్తుందని,ఆదివాసీల రక్షణకోసం రూపొందించిన చట్టాలను తుంగలో తొక్కుతూఆపరేషన్ కగార్ పేరిట మారణకాండ ను కొనసాగిస్తుందని,ఆదివాసీల మీద హత్యాకాండ కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలపేయాలనిప్రజలు, ప్రజాస్వామిక వాదులు,విద్యార్థులు, కార్మికులు, కర్షకులు,మేధావులు, ఆదివాసీ హాక్కుల పోరాట సంఘీభావ వేదిక అధ్వర్యంలో జరిగే బహిరంగసభను విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల మండల అధ్యక్షులు అలెం క్రిష్ణ,అలేం హరీష్,ఏప అశోక్, బొల్లి మల్సూర్,ఈర్ప శ్రీధర్, తాటి లక్ష్మీనారాయణ, ఏప రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్

**పాలకుర్తి ఆగస్టు 22/ ప్రజా జ్యోతి /**
మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం వేస్ట్ జోన్ డీసీపీ రామచంద్రనాయాక్ పాల్గొన్నారు. స్టేషన్ సిబ్బందితో కిట్ ఇన్స్పెక్షన్ డ్రిల్ చేయించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ పరిధిలో అకాల వర్షాలతో నిండిన నీటి గుంతలను నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి లాన్ గ్రాండ్ గార్డెన్ ఏర్పాటు చేయించిన సిఐ జానకిరామ్ రెడ్డిని, ఎస్సై ని అభినందించారు. అనంతరం డిసిపి మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది తమ విధులు సక్రమంగా నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో గొడవలు జరగకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీబీ




నరసయ్య, సిఐ జానకిరామ్ రెడ్డి, ఎస్సై పవన్ కుమార్, ఎస్సై లింగారెడ్డి, ఎస్ఐ యాకూబ్ హుస్సేన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రులపై అధికారుల సూచనలు




**హసన్ పర్తి, ఆగస్టు–22(ప్రజాజ్యోతి):**
కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధి లోని అన్ని గ్రామాలలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు అధికారులు ప్రజలకు పలు సూచనలు చేశారు. శుక్రవారం రోజున కెయుసి పోలీస్ స్టేషన్‌లో పోలీసు, విద్యుత్, నీటి పారుదల, శానిటేషన్ శాఖల అధికారులు సమావేశమై గణేష్ మండపాల నిర్వాహకులకు మార్గదర్శకాలు ఇచ్చారు.ఈ సమావేశంలో ఎస్.రవి కుమార్ (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్), ఎన్.శ్రీనివాస్ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్%–%నీటి పారుదల), జి.సత్యనారాయణ (అసిస్టెంట్ ఇంజనీర్%–%విద్యుత్), డి.బాషా (శానిటరీ ఇన్స్పెక్టర్), ఎం.దుర్రాని పాషా (డిప్యూటీ తహసీల్దార్, హసన్పర్తి), పి.శ్రీకాంత్, బి.రవీందర్, కె.నవీన్ కుమార్, ఎ.కళ్యాణ్ కుమార్ (సబ్ ఇన్స్పెక్టర్లు%–%పోలీస్) అధికారులు పాల్గొని పలు **సూచనలు చేశారు అవి:**గణేష్ మండపాలను ఏర్పాటు చేసేందుకు తప్పనిసరిగా అన్ని శాఖల అనుమతులు పొందాలి,సమస్యాత్మక ప్రదేశాల్లో మండపాలు ఏర్పాటు చేయరాదు,నిమజ్జనం ఎప్పుడు, ఎక్కడ చేయబోతున్నారో ముందుగానే తెలియజేయాలి, ఉత్సవ కాలంలో 24 గంటలు మండపం వద్ద నిర్వాహకులు అందుబాటులో ఉండాలి,ప్రతి మండపం వద్ద సీసీ కెమేరాలు తప్పనిసరిగా అమర్చాలి,సాంస్కృతిక కార్యక్రమాలు, మైకులు నిర్ణీత సమయం వరకు మాత్రమే నిర్వహించాలి,మండపం వద్ద భద్రతా చర్యలు, ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలి,నిమజ్జనం రోజున వాహనాలు సక్రమంగా ఉండాలి, లైసెన్స్ ఉన్న డ్రైవర్లు మాత్రమే నడపాలి,మద్యం సేవించి వాహనం నడపకూడదు,నిమజ్జనం రోజున డీజే సౌండ్స్ వంటి అధిక శబ్దం కలిగిన పరికరాలు ఉపయోగించరాదు,గణపతి నవరాత్రులను శాంతియుతంగా, ఆహ్లాదకరంగా జరుపుకోవాలని నిర్వాహకులకు సూచనలు చేశారు.

## యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తుంది రాష్ట్ర ప్రభుత్వమే.

**-బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్.**

**బయ్యారం,ఆగస్టు 22. ప్రజా జ్యోతిః**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమే



యూరియ కృత్రిమ కొరత సృష్టిస్తోందని బీజేపీ బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు ఆరోపించారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఖరీఫ్,రబీ సీజన్లలో మిగులు నిల్వలను సకాలంలో కేంద్రానికి లెక్క చూపకుండా దారి మళ్లించిందని,ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ముందస్తు అంచనాలు లేకుండా నివేదికలు పంపకపోవడం,ఆ తరువాత తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కేంద్రంపై నెపం వేయడం రాష్ట్ర ప్రభుత్వ అలవాటుగా మారిందని ఆయన అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగాన్ని యూరియా కోసం అష్టకష్టాలు పడేలా చేసి అవస్థలకు గురిచేస్తోందని విమర్శించారు.యూరియా బస్తాలపై వేల రూపాయల సబ్సిడీ కేంద్రం భరిస్తుందని,ఇప్పటివరకు రాష్ట్రానికి వేల కోట్ల రూపాయల సబ్సిడీ అందించినట్టు వివరించారు. అయినప్పటికీ రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయకుండా ఇబ్బందులు పెడితే,పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగుతామని ఆయన హెచ్చరించారు.

## యూరియా కొరతతో రైతుల నోట్లో మట్టి కొడుతున్న మోడీ ప్రభుత్వం

**బయ్యారం, ఆగస్టు 22. ప్రజా జ్యోతిః**తెలంగాణ వ్యాప్తంగా యూరియా



కుత్రిమ కొరత సృష్టించిన బీజేపీ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేయడం వల్ల రైతులు రోడ్ల పైకి రావాల్సిన దుస్థితి ఏర్పడిందని, రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోట రాజకీయ పరిణామల దృశ్య కేంద్ర అడ్డంకులు సృష్టించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని బయ్యారం మండలం జగ్గుతండ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ రైతు గుంజ వీరస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బ తీసేందుకు రాష్ట్రానికి రావాల్సిన యూరియా సప్లై తగ్గించి రైతులను ఇబంధులకు గురి చేయడం సరైన పద్ధతి కాదని ఆయన పేర్కొన్నారు.పంటలకు సరైన సమయానికి ఎరువులు అందకపోవడంతో పంట దిగుబడి రాకపోతే ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన తెలిపారు.ఇప్పటికైనా బీజేపీ పార్టీ కేంద్ర మంత్రులు స్పందించి రైతులకు కావాల్సిన యూరియా అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

## హసన్‌పర్తి లో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**హసన్‌పర్తి, ఆగస్టు–22(ప్రజాజ్యోతి):**
మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు హసన్‌పర్తి మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను బోడ యుగంధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన 66వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్ కేక్ కట్ చేసి చిరంజీవి అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కిట్స్ వాకర్స్ అధ్యక్షులు నాగమల్ల సుధీర్, అభిమాన సంఘం సీనియర్ నాయకులు బొక్క కుమార్, మేకల రమేష్, విరుకుళ్ళ లక్ష్మణ్, బోయిని ప్రసాద్, మట్టెడ హార్మిందర్, బోడ బాబు రావు, మామిడాల బిక్షపతి, దోనపాటి చంద్రాకర్ రెడ్డి, టెంకాయల రాజు, హొటల్ నల్ల రమేష్, పట్టెం ఓం ప్రకాష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన రాజభద్రయ్య



**హసన్ పర్తి, ఆగస్టు-22(ప్రజాజ్యోతి):** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య హైదరాబాద్ లోని సచివాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు పూల బోకే అందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇప్పించుటకు సహకరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన రాజభద్రయ్య కు తప్పకుండా తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య, ములుగు జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సూరపనేని నాగేశ్వరరావు, బొడ్డు ప్రసాద్,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక పోరుకు సిద్ధంగా ఉండాలి

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి

**ఆత్మకూరు, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** స్థానిక పోరుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి కార్యకర్తలకు సూచించారు. చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం



ఆత్మకూరు మండలంలోని చౌళ్లపెల్లి గ్రామంలో శుక్రవారం గ్రామకమిటీ అధ్యక్షులు మోరె మహేందర్ అధ్యక్షతన, మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన, సంక్షేమ పథకాలు, ధర్మారెడ్డి చేసిన పనులు మాత్రమే కనిపిస్తున్నాయన్నారు. గ్రామాల్లో ఉన్న పరిస్థితులను చూసి స్థానిక సంస్థల ఎన్నికలు జరుపాలంటేనే రేవంత్ రెడ్డి భయపడుతున్నారని ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, మాజీ ఏఎంసి చైర్మన్లు బొళ్లబోయిన రవియాదవ్, కాంతాల కేశవరెడ్డి, సర్పంచ్ ల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షుడు సావురే రాజేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షుడు బత్తిని వంశీగౌడ్ గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీరన్న సన్నిధిలో ఘనంగా చండీ హెూమం

**భీమదేవరపల్లి ఆగస్టు 22 ప్రజా జ్యోతి):** దేవదాయ ధర్మాదాయ శాఖ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం మండలం లో ఈరోజు అమావాస్య సందర్భంలో చండీ హెూమం స్వామివారికి సర్వాంగభిషేకము నిర్వహించడం జరిగినది .ఇట్టి కార్యక్రమంలో పొన్నం ప్రభాకర్ గౌడ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రివర్యులు పుర ప్రముఖులు గ్రామ పెద్దలు , అర్చకులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.



# పనుల జాతర'తో అభివృద్ధికి శ్రీకారం





**భీమదేవరపల్లి, ఆగస్టు 22 ( ప్రజా జ్యోతి):** పనుల జాతర - 2025' కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా, హుస్నాబాద్ నియోజకవర్గం, భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న కొత్త అంగన్‌వాడీ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం, వీర్లగడ్డ తండాలో రూ. 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి స్పెషల్ ఆఫీసర్లకు, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ సందర్భంగా ?మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పనుల జాతర కార్యక్రమం ద్వారా అభివృద్ధి పనులను ప్రారంభించారని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొత్తం 46 పనులకు సంబంధించి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ పంచాయతీలు, అంగన్‌వాడీలు, రోడ్ల నిర్మాణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలను పరిష్కరిస్తున్నామని ఆయన అన్నారు. భవిష్యత్తులో గ్రామాల్లోని అన్ని ప్రజా సమస్యలు పూర్తిగా తొలగిపోయేలా ప్రభుత్వ కార్యక్రమాలు ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడంతో పాటు, ఇప్పటికే మంజూరై ప్రారంభం కాని పనులకు శంకుస్థాపనలు చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామాల్లో వైద్య, వ్యవసాయపరంగా ప్రజలకు అవసరమైన అన్ని కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. **గౌరవెల్లి ప్రాజెక్ట్: రైతులకు జీవనాడిః?** ఈ ప్రాంత ప్రజలకు గౌరవెల్లి ప్రాజెక్ట్ గుండెకాయ లాంటిదని మంత్రి ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రాజెక్ట్ భూసేకరణ జరుగుతోందని, త్వరలో కాలువల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. కాలువల ద్వారా వ్యవసాయానికి నీరు అందించడమే కాకుండా రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌ను త్వరలోనే పూర్తి చేస్తామని, ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనతో ఉండి పనులను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. హనుమకొండ జిల్లాలో భూసేకరణ కోసం రూ. 25 కోట్లు కేటాయించామని, కరీంనగర్, సిద్దిపేట జిల్లాలకు కూడా నిధులు కేటాయిస్తామని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయడం తన బాధ్యత అని పునరుద్ఘాటించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారని, ఇప్పుడు తాను నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తున్నానని చెప్పారు. ఎన్‌జీటీ కేసు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే రూ. 10 కోట్లు చెల్లించిందని, భూసేకరణపై రెవెన్యూ వ్యవస్థ మొత్తం పనిచేస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి ఈ ప్రాంత రైతులకు నీళ్లు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. దేవాదుల ద్వారా భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలకు, చిగురుమామిడి, సైదాపూర్ మండలాలకు వరద కాలువ ద్వారా నీళ్లు అందిస్తున్నామని వివరించారు. **రైతు సమస్యలు:** విత్తనాలు, ఎరువులు, విద్యుత్?విత్తనాలు, విద్యుత్ సరఫరా తమ బాధ్యత అని మంత్రి తెలిపారు. అయితే, ఎరువులు కేంద్రం చేతిలో ఉన్నాయని, వాటిని సరఫరా చేయాల్సిన బీజేపీ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. రైతులను రెచ్చగొట్టే విధంగా బీఆర్ఎస్ వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ఎరువులకు సంబంధించిన సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నామని, కేంద్రం సహకరించాలని కోరారు. ఎరువులు రాష్ట్ర ప్రభుత్వం తయారు చేయదని, అది కేంద్రం చేతిలో ఉందని స్పష్టం చేశారు. "బీజేపీని డిమాండ్ చేస్తున్నాం, తెలంగాణ రైతాంగానికి ఎరువులు ఇవ్వండి, క్షమాపణలు చెప్పండి" అని ఆయన అన్నారు. **బీసీ రిజర్వేషన్లు: కేంద్రంపై ఒత్తిడిః?** బీసీ రిజర్వేషన్లపై కామారెడ్డి డిక్లరేషన్ నుండి కుల గణన కోసం లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఇంటికీ తిరిగి సమాచారం సేకరించారని మంత్రి వివరించారు. ఆ లెక్కలను సబ్-కమిటీ, కేబినెట్ ఆమోదం పొంది, శాసనసభలో ఆమోదించామని తెలిపారు. శాసనసభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి గవర్నర్‌కు, అక్కడి నుంచి రాష్ట్రపతికి పంపామని చెప్పారు. కేంద్రం ఈ బిల్లులను ఆమోదించాలని, కానీ ముస్లింల పేరుతో రిజర్వేషన్లను అడ్డుకుంటోందని బీజేపీపై విమర్శలు చేశారు. పేద ముస్లింలు, దూదేకుల, కాశీం వంటి కులాలు 70 సంవత్సరాలుగా బీసీల్లోనే ఉన్నాయని, కొత్తగా ఇచ్చేది ఏమీ లేదని స్పష్టం చేశారు. శాసనసభలో బిల్లు పెట్టినప్పుడు బీజేపీ మద్దతు ఇచ్చిందని, ఇప్పుడు అడ్డుకుంటుందని మండిపడ్డారు.

తాము 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని చెప్పారు. తెలంగాణ స్ఫూర్తితో జేఏసీగా ఏర్పడి కేంద్రాన్ని ఒత్తిడి చేసి రిజర్వేషన్లు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

గ్రామాల్లో పారదర్శకంగా సేకరించిన ఎంపరికల్ డేటా తమ వద్ద ఉందని, రిజర్వేషన్లకు కేంద్రం సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్‌దారుల శక్తిని సెప్టెంబర్ 9న ప్రభుత్వానికి చూపిద్దాం

**-చేయూత పెన్షన్ పెంచాలని డిమాండ్**



**భీమదేవరపల్లి ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** సెప్టెంబర్ 9న ఛలో హైదరాబాద్‌కు ఎమ్మార్పీఎస్ పిలుపుగాంధీనగర్ (మాణిక్యపురం) గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన చేయూత పెన్షన్ దారుల సమావేశంలో సెప్టెంబర్ 9 న, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారని తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గం నాయకులు మాట్ల వెంకటస్వామి మాట్లాడుతూ, పెన్షన్ హామీలను నెరవేర్చకపోతే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రధాన డిమాండ్లు వికలాంగుల పెన్షన్ ?4000 నుంచి ?6000కు, వృద్ధులు, వితంతువులకు ?2016 నుంచి ?4000కు, కండరాల క్షీనత రోగులకు ?15000 వరకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొత్త కమిటీలను ఎన్నుకున్నారు. వికలాంగుల కమిటీ అధ్యక్షుడిగా తాళ్లపల్లి అశోక్, వృద్ధుల కమిటీ అధ్యక్షుడిగా తాళ్లపల్లి ఐలయ్య ఎంపికయ్యారు. మండల కన్వీనర్‌గా తాళ్లపల్లి ఆశీర్వాదం, కో-కన్వీనర్‌గా తాళ్లపల్లి అశోక్ నియమితులయ్యారు. పింఛన్‌దారుల శక్తిని సెప్టెంబర్ 9న ప్రభుత్వానికి చూపిద్దాం అంటూ ఎమ్మార్పీఎస్ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వల్బాపూర్ గ్రామంలో పనుల జాతర2025,గ్రామసభ కార్యక్రమం



**ఎల్కతుర్తి ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామలో పనులజాతర%-%2025 కార్యక్రమము పురస్కరించుకొని గ్రామంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తెలంగాణ ప్రభుత్వం ద్వారా అంబాల కిషోర్ నూతనంగా ఏర్పాటు చేసిన పశువుల పాకను ఎంపీడీవో ఎన్ విజయ్ కుమార్ ఈసీ శ్రీకాంత్, ఏపీవో, గ్రామ ప్రత్యేకాధికారి దీపికా రెడ్డి కలిసి ప్రారంభించారు. తదుపరి అంబాల కిషోర్, అంబాల వెంకటేశ్వర్లు, సూరం నవీన్ కు చెక్కులు అందించారు.వల్బాపూర్ గ్రామ కార్యదర్శి పిఎస్ నవీన్ చైతన్య రెడ్డి గ్రామపంచాయతీ వద్ద గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామస్తులతో గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు విషయాలు చర్చించారు తదుపరి గ్రామపంచాయతీ సిబ్బంది కారోబార్ కోటయ్యను గ్రామ ప్రత్యేక అధికారి దీపికా రెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పిఎస్ నవీన్ చైతన్య రెడ్డి కాంగ్రెస్ పార్టీ వల్బాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరి గౌతం. తంగళ్ళపల్లి కొమురయ్య, జక్కరాజు కిష్టారావు,అంబాల కిషోర్,అంబాల వెంకటేశ్వర్లు, సూరం నవీన్, సందుపట్ల రఘునాథం, అంబాల రాజమౌళి, అంబాల కిషోర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గూడెప్పాడ్ పంచాయితీ కార్యదర్శిపై 'లోకాయుక్త' లో ఫిర్యాదు



**ఆత్మకూరు, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** అవినీతికి పాల్పడిన కార్యదర్శిపై అధికారులు చర్యలు తీసుకోవటం లేదంటూ గ్రామస్తులు లోకాయుక్త ను ఆశ్రయించారు. గ్రామస్తులు తమకు న్యాయం చేయాలని పేర్కొంటూ శుక్రవారం హైదరాబాద్ లోకాయుక్త నందు ఫిర్యాదు చేసారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామ పంచాయితీ కార్యదర్శి క్రాంతి కుమార్ పై గ్రామస్తులు లోకాయుక్త నందు ఫిర్యాదు చేసారు. ప్రజా దానం దుర్వినియోగం చేశాడని పేర్కొంటూ ఉన్నత అధికారులు సైతం పట్టించుకోవటం లేదని పేర్కొంటూ ఫిర్యాదు చేసారు. గూడెప్పాడ్ మాజీ ఎంపిటిసి బీరం రజినీకర్ రెడ్డి, బీరం రాజి రెడ్డి (ఐకే), కాంతాల రవీందర్ రెడ్డి తదితరులు లోకాయుక్త ను ఆశ్రయించారు. గ్రామ పంచాయితీ కార్యదర్శి క్రాంతి కుమార్, ఎంపివో విమల, పరకాల డిఎల్పివో రవిబాబు, డీపీవో లక్ష్మి రమాకాంత్, పంచాయితీ ఆడిట్ అధికారులు వీరందరిపై అవినీతి అభియోగము మోపుతూ లోకాయుక్త లో ఫిర్యాదు చేసారు. సానుకూలంగా స్పందించిన లోకాయుక్త ఆఫీసర్లు అభియోగం మోపబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చినట్లు గూడెప్పాడ్ మాజీ ఎంపిటిసి బీరం రజినీకర్ రెడ్డి తెలిపారు.

# జిల్లా స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**హనుమకొండ జిల్లా ప్రతినిధి:ఆగస్టు 22, (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఇటీవలే ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా పానుగంటి శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా రుద్రోజు మణీంద్రనాథ్ లు నియమితులయ్యారు. శుక్రవారం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నూతన కార్య వర్గాన్ని ఎన్నుకొని, సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. కోశాధికారిగా శ్రీరామోజు సతీష్, ఉపాధ్యాక్షులుగా పరకాలకు చెందిన కందుకూరి రవీందర్, రావులకొలను ప్రసాద్, సహాయ కార్యదర్శిగా శివారపు రాజు, ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల మండలం స్వర్ణ కార సంఘం అధ్యక్షులు వంగల కోటేశ్వర్, రాష్ట్ర నాయకులు నీరికొండ శ్రీనివాస చారి, తోగిటి శంకరా చారి, కందుకూరి వేణు,రావులకొలను నర్సింహా మూర్తి, జిల్లా నాయకులు గుగ్గిళ్ళ రాజు, రామన్న, బ్రహ్మం, మోహా న్, సత్యం మరియు స్వర్ణకార సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు




**భీమదేవరపల్లి, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** ముల్కనూర్ పోలీస్ స్టేషన్‌కు గురువారం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రాజును భీమదేవరపల్లి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండల ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలనే అభిలాషను యూత్ కాంగ్రెస్ నాయకులు వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా పలువురు యువజన నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యంగా భీమదేవరపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కుల అనిల్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జల రమేష్, అసెంబ్లీ కార్యదర్శి బొల్లంపల్లి రాజు, యూత్ అసెంబ్లీ కార్యదర్శి వల్లెపు మహేందర్, మండల వైస్ ప్రెసిడెంట్ గుడికందుల రాజు, వైస్ ప్రెసిడెంట్ బుర్ర ప్రశాంత్, అంబాల రాజ్ కుమార్, చిట్టంపల్లి స్వామి తదితరులు హాజరయ్యారు. నూతన ఎస్సై యూత్ కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలను ఆహ్లాదంతో స్వీకరించారు. భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలతో కలిసి ముందుకు సాగాలని చెప్పారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**పరకాల, ఆగస్టు 22, (ప్రజా జ్యోతి):**గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం పనుల జాతర - 2025 (పనుల ప్రారంభోత్సవం %డ% కొత్తగా ప్రారంభించే పనులకు భూమిపూజ కార్యక్రమం) లో బాగంగా నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో అంగన్ వాడి భవనమునకు శంకుస్థాపన, పిఎచ్ సి భవనము ప్రారంభోత్సవం ,జడ్పీహెచ్ఎస్ పాఠశాల యందు సైన్స్ ల్యాబ్ కు భూమి పూజ కార్యక్రమం, క్యాటిల్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన, అలాగే రాయపర్తి గ్రామంలో అంగన్వాడి భవనం ప్రారంభోత్సవంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం తన ప్రధాన ధ్యేయం అని అన్నారు. గత ప్రభుత్వంలో శిలాఫలకాలకే పరిమితమయ్యారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.



గత ప్రభుత్వం అభివృద్ధి ముసుగులో దోచుకుతిన్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

## పరకాల మండల ప్రత్యేక అధికారిగా డా. రాధాకృష్ణ

పరకాల, ఆగస్టు 22, (ప్రజా జ్యోతి):గతంలో మండల ప్రత్యేక అధికారిగా పని చేసిన డాక్టర్ కే విజయభాస్కర్ పెద్దపల్లి జిల్లా పశు వైద్యాధికారిగా పదోన్నతిపై వెళ్లగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వై రాధాకృష్ణ జిల్లా పశు వైద్యాధికారి పరకాల మండల ప్రత్యేక అధికారిగా శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. పరకాల యంపీడీఓ పెద్ది ఆంజనేయులు వారిని సాదరంగా ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ పంచాయతీ రాజ్ ఏఈ యన్ శ్రీలత ఏపిఓ ఇందిర ,ఈసీ రజనీకాంత్, కార్యాలయ ఈజీయస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యా ప్రమాణాలు బాగుండాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



హసన్ పర్తి, ఆగస్టు-22(ప్రజాజ్యోతి):
హసన్ పర్తి మండలం వంగపహాడ్ లోని జడ్పీ హైస్కూల్, అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందించే విద్యా ప్రమాణాలు బాగుండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉపాధ్యాయులకు సూచించారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పలు తరగతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఏడు, పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పదో తరగతి గదిలో సాంఘిక శాస్త్రంలోని జాతియోద్యమ పాఠ్యాంశాన్ని ఉపాధ్యాయుడు బోధిస్తుండగా పాఠ్యాంశంలో ఉన్నట్లుగా దేశ పటాన్ని చూపిస్తూ ఆనాటి ప్రాంతాలను విద్యార్థులు గుర్తించాలని కలెక్టర్ సూచించగా విద్యార్థులు గుర్తించారు. లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ఉపాధ్యాయులు నిర్వహించిన ప్రారంభ పరీక్ష , దానికి సంబంధించిన జవాబు పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఏడో తరగతి విద్యార్థులతో ఆ ప్రశ్న పత్రంలోని ప్రశ్నలకు విద్యార్థులను కలెక్టర్ జవాబులు అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఉపాధ్యాయులు మెరుగుపరచాలని సూచించారు. త్వరలో పాఠశాలను మళ్లీ సందర్శిస్తానని, ఆ రోజు నాటికి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా ప్రమాణాలతో పాఠ్యాంశాల బోధన సాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా పాఠశాల ప్రాంగణంలోనే ఉన్న అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారుల సంఖ్య, అక్కడ అందుతున్న సౌకర్యాలను గురించి ఆరా తీశారు. గ్రామానికి చెందిన విద్యార్థులు బయటకు వెళ్లి చదువుకోవడానికి గల కారణాలను ఆరా తీసి నివేదికను సమర్పించాలని ఎంఈఓ శ్రీనివాస్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, స్థానిక తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఎంఈఓ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.ద

## అన్నదాతలకు...(మొదటిపేజీ తరువాయి)

అంతేకాకుండా డ్రోన్లు, యంత్రాల వినియోగం, కృత్రిమ మేధ, రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక సేవలను ఈ రైతు విజ్ఞాన కేంద్రాల ద్వారా అందించనున్నారు. ఇందుకు సంబంధించిన కసరత్తు జరుగుతున్నది. కొత్తగా ఏర్పడే రైతు విజ్ఞాన కేంద్రంలో ఆరుగురు శాస్త్రవేత్తలు, ఇతర సహాయక సిబ్బంది ఉంటారు. ఇప్పటికే ఆధునిక వ్యవసాయం పట్ల రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ, నూతన వ్యవసాయ విధానం, సాంకేతికత, శాస్త్రీయ పద్ధతుల ద్వారా పంట దిగుబడులు పెంచే విధంగా ఈ రైతు విజ్ఞాన కేంద్రాల్లో శిక్షణ ఇస్తారు. సేంద్రియ వ్యవసాయంపై రైతులు మొగ్గు చూపేలా ప్రోత్సహిస్తారు. ఈ కేంద్రంలో ప్రయోగశాల ఏర్పాటు చేయడంతో పాటు వాటికి అనుబంధంగా విత్తన సాగు క్షేత్రాలుంటాయి. వాటిలో డ్రోన్లు, యంత్రాలపై శిక్షణ ఇస్తారు.

# విశ్రాంత ఉద్యోగుల పెన్షన్, జిపిఎఫ్ పై అదాలత్

**పెన్షన్, జిపిఎఫ్ చెల్లింపు పత్రాలలో పొరపాట్లు లేకుండా అధికారులు చూడాలి**

**ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిట్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**




హనుమకొండ జిల్లా ప్రతినిధి:ఆగస్టు 22, (ప్రజా జ్యోతి):
పదవీ విరమణ పొందే ఉద్యోగులు పెన్షన్, జిపిఎఫ్ చెల్లింపు పత్రాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా డీడీవోలు అకౌంటెంట్ జనరల్ కార్యాలయానికి సమర్పించాలని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిట్, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో విశ్రాంత ఉద్యోగుల పెన్షన్, జిపిఎఫ్ సమస్యలపై డీడీవోలు, ఖజానా శాఖ అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిట్, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పెన్షన్, జిపిఎఫ్ పై ఏజీ, ఖజానా శాఖ ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రిటైరైన తర్వాత వచ్చే బెనిఫిట్స్ గురించి పూర్తిగా తెలుసుకోవాలన్నారు. పెన్షన్, జిపిఎఫ్ పొందడానికి అన్ని పత్రాలు సరిగా ఉన్నాయా లేదా అని తెలియజేశారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత ఉద్యోగులు పెన్షన్, జిపిఎఫ్ పొందడానికి ట్రెజరీలో అధికారులు ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిట్, హైదరాబాద్ ఏజీ కార్యాలయ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ అభయ్ అనిల్ కుమార్ సోనర్కర్, నరేష్ కుమార్, ఇతర అధికారులు మాట్లాడుతూ పెన్షన్, జిపిఎఫ్ సమస్యల పరిష్కారం కోసం అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించామని, వాటి పరిష్కారానికి బృందాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెన్షనర్లకు పెన్షన్ చెల్లింపు ఆర్డర్లు, జిపిఎఫ్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల రెవెన్యూ అధికారులు వై వి గణేష్, విజయలక్ష్మి, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, ఉమ్మడి జిల్లాలోని డీడీవోలు, పెన్షనర్లు, తదితరులు పాల్గొన్నారు.



# హసన్ పర్తి మండలం లో ఉత్సవంగా పనుల జాతర

హసన్ పర్తి, ఆగస్టు-22(ప్రజాజ్యోతి):
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పనుల జాతర%-%2025 లో భాగంగా శుక్రవారం హసన్ పర్తి మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. గ్రామాల్లో ఇప్పటికే పూర్తి అయిన పనులకు ప్రారంభోత్సవం జరిపి, కొత్త పనులకు భూమిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పశువుల కొట్టాలు, మేకల కొట్టాలు, కమ్యూనిటీ మాజిక్ సోప్ పిట్లు, ఫలవనాలు వంటి పనులకు శ్రీకారం చుట్టారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిద్ధాపూర్, అర్వపల్లి గ్రామపంచాయతీలలో పశువుల కొట్టాల భూమిపూజలో పాల్గొన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వంద రోజులు పూర్తి చేసిన కూలీలను, దివ్యాంగ కూలీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాలకు మండల పంచాయతీ అధికారి, గ్రామీణ అభివృద్ధి ఏఈ, నీటి సరఫరా



ఏఈ, మిషన్ భగీరథ ఏఈ, అదనపు కార్యక్రమ అధికారి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది హాజరయ్యారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**ఆన్ లైన్ బెట్టింగ్ , సైబర్ మోసాల బారిన జాగ్రత్తగా ఉండాలి.**

**ప్రొబేషనరీ ఎస్సై పవన్.**

పరకాల, ఆగస్టు 22, (ప్రజాజ్యోతి):
జాగృతి పోలీస్ కళా బృందం వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్ వి కాలేజీలో ప్రొబేషనరీ ఎస్సై పవన్ మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్స్ కు దూరంగ వుండాలని, సైబర్ మోసాల బారిన పడవద్దని, అలాగే చదువుపై శ్రద్ధ పెట్టాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాలు, డయల్100, షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, గురించి వివరిస్తు తల్లితండ్రులు చెప్పిన మాట వినాలని, సైబర్ మోసాలకు గురైతే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి ఫోన్ చేయాలని చెప్పినారు, పలు సామాజిక అంశాలపై పోలీస్ జాగృతి కళా బృందం ఆలపించిన పాటలు ప్రతి ఒక్కరిని ఆలోచింప చేసాయి. అలాగే స్టూడెంట్స్ తొ గంజాయి, మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు



దూరంగ ఉంటామని ప్రతిజ్ఞ చేసినారు . ఈ కార్యక్రమానికి ఎస్ వి కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసచారి,అధ్యాపక బృందం, కానిస్టేబుల్స్ ఆఫీసర్స్, కళా బృందం ఇంచార్జి ఉమెన్ ఏఎస్ఐ నాగమణి , సభ్యులు, హెడ్ కానిస్టేబుల్స్ , విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య,హొమ్ గార్డ్స్, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.